## సిఎం పర్యటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి



16లో..

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 26, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## రాయితీపై మహిళా సంఘాలకు సౌర యూనిట్లు



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్‌లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.

2 లో..



**స్త్రీ నిధి నుండి రుణాలు సామర్థ్యం మేరకు ఇళ్లపై పలకల ఏర్పాటు అవగాహన కల్పిస్తున్న అధికారులు**

## కేంద్రం సొమ్ముతో కేసీఆర్ సోకులు



2 లో..

**మిషన్ భగీరథ ద్వారా కోట్లు గడించారు**

**మోడీ రాజ్యం వస్తే పేదోళ్లకు ఇళ్లు ఇస్తాము**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్**

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త : పాస్‌పోర్టుల బ్రోకర్‌గా పనిచేసిన కేసీఆర్‌ను రాష్ట్రషానికి సీఎం ఎలా చేశారని బీజేపీ రాష్ట్రష అధ్యక్షుడు, ఎంపీ బండిసంజయ్ విమర్శించారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జి తాళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌కు బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదోళ్ల గుర్తు పువ్వుగుర్తు, పెద్దోళ్ల గుర్తుకారు, చేయిగుర్తు అని తెలియచెప్పడానికే ఈ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు ఉన్నారని ఒకరేమో నోట్లో వేలు పెడతాడని మరొకరమే అందరికి ప్రచారం చేస్తారని తెలిపారు.

## కేఎంసీ ఎదుట గిరిజన సంఘాల ఆందోళన



16లో..

**ప్రిన్సిపాల్, హెచ్‌వోడీ, సూపరింటెంట్‌పై చర్యలు తీసుకోవాలి**

**గిరిజన బిడ్డకు న్యాయం చేయాలి**

ప్రభాతవార్త ప్రతినిధి , వరంగల్: పీజీ వైద్య విద్యార్థి ప్రీతికి న్యాయం చేయాలని పలు గిరిజన సంఘాలు కాకతీయ మెడికల్ కళాశాల ముందు ధర్నా చేపట్టారు. గత మూడు రోజుల క్రితం ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో పలు విద్యార్థి గిరిజన దళిత సంఘాలు నిందితుడిపై కఠిన చర్యలు

## వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి



16లో..

# కేంద్రం సొమ్ముతో కేసీఆర్ సోకులు

(మొదటి పేజీ తరువాయి..)

ఇక్కడ వందపడకల ఆస్పత్రులు ఉండవని కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఫైర్‌స్టేషన్, లెదర్‌పార్కు, టెక్స్‌టైల్‌పార్కులు లేవని పేర్కొన్నారు. ఇంటింటికి నీళ్లు అన్నారు, మిషన్ భగీరథ నీళ్లు లేవు, కానీ కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో మాత్రం ఫుల్లు నీళ్లు ఉన్నాయన్నారు. మిషన్‌భగీరథ పనులకొరకు కేసీఆర్ కుటుంబ సభ్యులు పైపుల కంపెనీలు పెట్టుకున్నారని ఈ పథకం ద్వారా కేసీఆర్ కుటుంబం కోట్లు సంపాదించుకుందని ఆరోపించారు. గ్రామాలలో నీళ్లు లేవు గాని బెల్టుషాపులు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. కేసీఆర్ రాత్రంతా తాగి పొద్దుందాకా నిద్రపోయి లేవడని పరిపాలనపై సోయిలేదని ఎద్దేవా చేశారు. ఎంతోమంది యువకులు పేదోళ్లు కొట్లాడి తెలంగాణ తెస్తే కేసీఆర్ దొర రాజ్యమేలుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో 24గంటల కరెంట్ ఇస్తున్నానని కేసీఆర్ చెప్పుకుంటున్నాడు. ఒకవేళ 24గంటల కరెంట్ ఇచ్చినాడంటే తాను రాజీనామా చేస్తానని అన్నారు. జఫర్‌గఢ్ మండలం డీసీ తండాలో కరెంట్ బకాయిలు ఉన్నాయని ఆరునెలల నుంచి కరెంట్ కట్ చేశారని, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో మాత్రం 24గంటల కరెంట్ ఉంటుందన్నారు. కేసీఆర్ అల్లునికి పెట్రోల్ దొరుకుతుందని, కానీ అగ్గిపెట్టె దొరకడట అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబంలో నెలకు24లక్షలు జీతాలు వస్తున్నాయని ఇక్కడ లెదర్‌పార్కు పెడితే ఎంతమంది ఉపాధి పొందేవారని గుర్తుచేశారు. కేసీఆర్ ఎన్నినకల సమయంలో అమలుకాని హామీలు ఇచ్చి యాసభాషతో ప్రజలను బురిడి కొట్టించి గెలిచి ఫామ్‌హౌస్‌లో పడుకుంటాడని విమర్శించారు. ప్రధాని మోదీ మన రాష్ట్రానికి 2లక్షల 40వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని, కానీ కేసీఆర్ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఒక్కటి కూడా కట్టలేదని విమర్శించారు. ఎందుకంటే మోదీ పేరు చెబితే మోదీకి ఓటువేస్తారని ఇవ్వట్లేదన్నారు. దళితబంధుపేరు మీద డబ్బులు వసూలు చేస్తున్నారని, కేసీఆర్‌ను ఏ పథకం అడిగినా పైసలు లేవంటున్నాడని, కేసీఆర్ బిడ్డ కవితమాత్రం దొంగసారా దందా, డ్రగ్స్ దందా చేయడానికి కట్ల డబ్బులు వస్తున్నాయన్నారు. యాదగిరి గుట్ట గుడిని పైసల కొరకు కట్టినారట అని మంత్రి కేటీఆర్ అంటున్నాడన్నారు. పేద వారైన శ్రీకాంతచారి, సుమన్ పోలీస్ కిష్టయ్య చనిపోయారు. కానీ తెలంగాణ కొరకు పేదోడు చనిపోతే పెద్దోళ్ల రాజ్యం ఏలుతున్నారన్నారు. ప్రీతి అనే అమ్మాయి చావుబతుకుల్లో ఉన్నదని, కొండగట్టులో ఆక్సిడెంట్‌లో చనిపోయిన వారి కుటుంబాలను సీఎం ఇంత వరకు పరామర్శించలేదన్నారు. పువ్వుగుర్తును గెలిపిస్తే ఉచిత విద్యను ఉచిత వైద్యాన్ని అందిస్తామన్నారు. మోదీ ఇచ్చే పైసలను కేసీఆర్ దారితప్పించాడని, ఆయుష్మాన్ భవ పథకం ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ ఇస్తున్నామన్నారు. మోదీపాలన వస్తే ఒక్క సంవత్సరంలోనే 70వేల ఇండ్లు కట్టిస్తామని, ఈఆరుసంవత్సరాల నుంచి నష్టపోయిన రైతుకు కేసీఆర్ ఒక్కపైసా ఇవ్వలేదని, ఫసల్‌భీమా నుంచి మోదీ ఇస్తున్నాడన్నారు. కేసీఆర్ రాష్ట్రంలోని ఒక్కొక్కరి పేరుమీద లక్షా ఇరవై వేల అప్పుచేశాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ సార్ మళ్లీ వస్తే అప్పుకు అప్పుతెస్తాడని, బీజేపీ వస్తేనే మన అప్పులు తీరుస్తాడని తెలిపారు. హుజురాబాద్, దుబ్బాక ఎలక్షన్‌లలో ఓటుకు పదివేలు ఇచ్చినా కూడా అక్కడిప్రజలు పైసలు తీసుకుని బీజేపీకి ఓటువేశారని చెప్పారు. పేదోళ్లరాజ్యం రావాలని, ఈ ఒక్క కుటుంబాన్ని తెలంగాణ నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇన్నిసంవత్సరాలు టీడీపీకి, కాంగ్రెస్‌కు, బీఆర్‌ఎస్‌కు అవకాశం ఇచ్చారు. ఈ ఒక్కసారి బీజేపీని గెలిపించాలని సంజయ్ కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుండె విజయరామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, రాష్ట్రనాయకులు మాదాసు వెంకటేష్, బొజ్జపల్లి సుభాష్, రడపాక పవన్, ప్రభారి వేముల అశోక్, నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు..

కురవి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం దొంగదొపు, వసంతోత్సవం,త్రిశూలస్నానం, ఏకాంతసేవలు, నాగవెల్లి కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా గ్రామ శివాలయం వద్దకు తీసుకెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వామివారు పారువేటకు బయలుదేరినప్పుడు అమ్మవారి ఆభరణాలు దొంగలించిన దొంగను పట్టుకొని అతనికి దేహశుద్ధి చేసిఅనంతరం అతన్ని సత్కరిస్తారు. దీనినే దొంగదొపు అంటారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు అమ్మవారు గ్రామపురవీధుల గుండా విహరిస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు.

త్రిశూల స్నానం:

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బుక్కగులాలు చల్లుకొని వసంతోత్సవం జరుపుకున్న విగ్రహాలను కురవి పెద్దచెరువు వద్దకు తీసుకెళ్లి అస్త్ర తీర్థం మహాపుణ్యం త్రిశూలోకోను పావనం పుణ్యా పుణ్యఫలం తీర్థం మంగళానాంచ మంగళం అను మంత్రంతో స్నానాన్ని ఆచరిస్తారు.

సాయంత్రం ఉత్సవమూర్తులను ప్రత్యేకశావపై వెంచేసి వివిధ రకాల వాయిద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ శర్మ, వేద పండితులు శ్రీకర్, అర్చకులు శ్రీనివాస్‌శర్మ, విజయ్‌కుమార్‌శర్మ, పుణ్యమూర్తి, శివుడు, రవితేజ, శ్రీకాంత్, బాలకృష్ణ, ఆలయ సిబ్బంది రవి, పలువురు భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయితీపై మహిళా సంఘాలకు సౌర యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి..)

రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో విద్యుత్ కనెక్షన్లు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం కనెక్షన్‌లను మంజూరు చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి విద్యుత్ కొనుగోలు చేసుకుని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యుత్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సౌర విద్యుత్ సౌకర్యం కూడా కల్పించుకుంటున్నారు. సూర్యరశ్మి నుండి తయారయ్యే విద్యుత్ శక్తిని సౌర విద్యుత్‌గా పేర్కొంటారు. 1980లో వ్యాపార అవసరాలకు సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఖర్చు తగ్గడంతో లక్షల కొలది సౌర పలకలు విద్యుత్ గ్రిడ్‌లో భాగం కావడం మొదలైంది. సోలార్ ప్యానల్‌లోని ఫోటో వోల్టాయిక్ సెల్స్ వెలుతురును ఎలక్ట్రాన్లుగా రూపాంతరం చేస్తాయి. ఆ వెలుతురును ఫోటో వోల్టాయిక్ సెల్స్ ఎలక్ట్రాన్లుగా మార్చి తద్వారా విద్యుత్‌శక్తిగా రూపాంతరం చేస్తాయి. విద్యుత్ వినియోగం పెరుగుతుండడంతో ఒక వైపు విద్యుత్ కోతలు కూడా విధిస్తున్నారు. ఫలితంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే సోలార్ పవర్ యూనిట్స్‌ను ఏర్పాటు చేసుకుని విద్యుత్ సమస్యను నివారించుకుంటున్నారు. ఇళ్లల్లో వాడే ఎలక్ట్రిక్ పరికరాలకు అనుగుణంగా కిలో వాట్ కెపాసిటీతో సోలార్ పవర్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒక కిలో వాట్ సోలార్ యూనిట్ ఐదు యూనిట్ల పవర్ జనరేట్ చేస్తుందని అంచనా. విద్యుత్ చార్జీలు పెరగడంతో పేద, మధ్య తరగతి వారు బిల్లుల చెల్లించడం భారంగా పరిణమించింది. సోలార్ యూనిట్స్ ఏర్పాటు చేసుకునే స్తోమత కొందరికి ఉండదు. మరికొందరి ఇళ్లపై అవసరమైన సామర్థ్యంతో కూడిన సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటున్నారు. విద్యుత్ సమస్యను అధిగమిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం మహిళా సంఘాలకు సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆర్‌సిసి మిద్దె కలిగిన ఇళ్లు ఉండాలి. రెడ్కో సంస్థ నిర్ణయించిన నెలవారీగా వచ్చే ఇంటి విద్యుత్ బిల్లు ప్రకారం యూనిట్‌ను మంజూరు చేస్తారు. మహిళా సంఘాలకు రాయితీపై యూనిట్లు మంజూరు చేసేలా సదరు సంస్థ నిర్ణయించింది. మహిళా సంఘాల సభ్యులకు 2 నుండి 3 కిలో వాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ పలకలను సబ్సిడీపై మంజూరు చేస్తారు. అంతేగాక ఇంటిపై ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారు. 2 కిలోల వాట్ల సౌర విద్యుత్ యూనిట్ ద్వారా రోజు 8 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. నెలకు 150 నుండి 250 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే మధ్య తరగతి కుటుంబాలు 2 కిలో వాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. 350 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే వారు 3 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. సౌర విద్యుత్‌తో పలు ప్రయోజనాలు కలుగుతున్న నేపథ్యంలో స్త్రీ నిధి నుండి రుణ సదుపాయం కల్పించి మహిళా సంఘాల సభ్యులకు సోలార్ యూనిట్లు మంజూరు చేయనున్నారు. విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయి. కిలో వాట్స్‌ను బట్టి యూనిట్ విలువలను ప్రభుత్వం నిర్ణయించింది. రాయితీలు సైతం యూనిట్ సామర్థ్యం, కిలోవాట్స్ ప్రకారం నిర్ణయించారు. యూనిట్ విలువ ప్రకారమే రాయితీ సౌకర్యం కూడా కల్పించారు. లబ్ధిదారుల వాటా కూడా ఉంటుంది. లబ్ధిదారులు చెల్లించాల్సిన ఈఎంఐ కూడా సంస్థ నిర్ణయించింది. ఈ అంశాలన్నింటిపై డిఆర్‌డిఏ అధికారులు మహిళలకు అవగాహన కల్పిస్తూ ఇళ్లపై సోలార్ యూనిట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సౌర యూనిట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ మిగిలితే పవర్ గ్రిడ్‌లకు విక్రయించుకునే అవకాశం కూడా టిఎస్ రెడ్కో కల్పిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. మిగిలిన విద్యుత్ విక్రయించగా వచ్చే ఆదాయంతో తీసుకున్న రుణాన్ని కూడా చెల్లించుకోవచ్చు. సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేస్తే 20 – 25 ఏళ్ల వరకు పలకలు పనిచేస్తాయని పేర్కొంటున్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఎంపిక కూడా చేస్తున్నారు. ఈ యూనిట్ల ఏర్పాటు విషయంలో గ్యారెంటీ కూడా ఇస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఇదొక మంచి అవకాశం కావడంతో ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## వేలేరు పర్యటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి



ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:

హెలిప్యాడ్, పార్కింగ్ స్థలం, సభా స్థలి, శంకుస్థాపన చేసే కార్యక్రమ స్థలాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం పరిశీలించారు. అనంతరం ఆయా చోట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమాలు జరుగుతున్న చోట్ల, మంచినీటి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని, అధికారులను, గ్రామ కార్యదర్శులను, ఇతర సిబ్బందిని, నియమించి పారిశుద్ధ్య పనులు నిర్వర్తించాలని, రోడ్లపై నీటిని చల్లి, దుమ్ము లేవకుండా చేయాలని మంత్రి హనుమకొండ డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్‌ను ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అధికారులతో కొద్ది సేపు మాట్లాడి ఆనాటి కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీ, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27 ఒక రోజు 150 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, ఆర్‌అండ్‌బీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జనగామ పార్టీ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, లింగాల ఘనపూర్ జడ్పీటీసి గుడి వంశీధర్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేఎంసీ ఎదుట గిరిజన సంఘాల ఆందోళన



(మొదటి పేజీ తరువాయి..)

తీసుకోవాలని ఆయనతో పాటు నిర్లక్ష్యం వహించిన అనస్తషియా హెచ్‌వోడీ నాగార్జున్‌రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, ఎంజీఎం సూపరిండెంట్ చంద్రశేఖర్‌లను వెంటనే విధుల నుండి తొలగించాలని వారు ధర్నా చేపట్టారు. గిరిజన విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. గేటులోపలకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### పోలీసుల భారీబందోబస్తు....

ముందస్తుగా గిరిజన సంఘాలు ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతారనే సందర్భంగా పోలీసులు గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నత్వరంగా ముందస్తు చర్యలతో పాటు ధర్నా కారులను అడ్డగించి శాంతిభద్రతలకు విఘాతం కలకుండా చర్యలు తీసుకున్నారు.

### విషమంగానే ప్రీతి ఆరోగ్య పరిస్థితి...

ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ప్రీతి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్య బృందం తెలిపారు. ప్రత్యేక వైద్యుల బృందంతో ఆమెకు చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

### ప్రీతి కుటుంబ సభ్యుల పరామర్శ....

నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, హ్యూమన్ రైట్స్ కమీషన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గోస తెలుసుకోడానికు స్ట్రీట్ కార్నర్ సమావేశాలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25:

తెలంగాణ ప్రజల గోస తెలుసుకోడానికే బిజెపి ప్రజాగోస బిజెపి భరోస కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి ప్రద్వీరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుస్నాబాద్ ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, సంపత్, ఉప్పుల కుమారస్వామి, బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా పడి పలువురికి గాయాలు

ఖానాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ప్రమాధవశాత్తు టాటా ఏసీ వాహనం బోల్తా పడి పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం సమీపంలో శని వారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన జెరిపోతుల అవినాష్, కోడె వెంకటేశ్వర్‌రావు, తన్విత నాయుడు, మట్టేడ పవన్, మెరసాని చరణ్, జెరిపోతుల వంశీ, పావని, కృపసాయి, మిరాజ్, జనగాం రాజు, ఉదయకిరణ్‌లు గూడూరు మండలంలోని భీముని పాదాన్ని సందర్శించి తిరిగి వస్తున్న క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. గాయాలైన వారిని వెంటనే నర్సంపేటలోని ్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరళించారు.



# సర్వే నెంబర్ 111లో ప్లాట్లు కొనుగోలు చేయకండి



నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పట్టణంలోని మాధన్నపేట రోడ్డులో గల సర్వే నెంబర్ 111 గల భూముల్లో అక్రమ లేఔటు ప్లాట్లు చేస్తున్నారని ఈ ప్లాట్లు ఎవ్వరు కొనుగోలు చేయకూడదని మున్సిపల్ కమీషనర్ వెంకట స్వామి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అసైన్డ్ భూముల్లో అక్రమ వెంచర్లు చేయడం నిషేదం అని కొంత మంది మాదన్నపేట రోడ్డులో 111 సర్వే నెంబర్, మహబూబాబాద్ రోడ్డులో పసునూరు కాల్వ పక్కన, ద్వారకపేట లోని బాల్నె సర్వేశం మిల్లు స్థలంలో ఏర్పాటు చేయబడిన అక్రమ వెంచర్లలో ప్రజలు క్రయావిక్రయాలు కొనుగోలు చేయకూడదని హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పరిసర ప్రాంతాలలో అనుమతి లేకుండా చేస్తున్న ప్లాట్లలో ఎవరు ప్లాట్లు కొనుగోలు చేయకూడదని అనుమతులు లేకుండా వెంచర్లు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# ఆశాను పరామర్శించిన యూనియన్ నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఖానాపురం మండలం నాజీతండా గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త నులు పురుగుల మందు తాగి ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతుంది. చికిత్స పొందుతున్న ఆశా కార్యకర్తను బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్లు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బోడ రజితలు పరామర్శించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఏమైనా సమస్యలు వ్యక్తిగతంగా ఉంటే యూనియన్ నాయకులను సంప్రదించి సమస్య పరిష్కారం చేసుకోవాలని కానీ ఆత్మహత్యయత్నాలకు పాల్పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశలు, సంధ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన రాష్ట్ర బృందం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలంలో చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను శనివారం రాష్ట్ర బృందం సభ్యులు తనిఖీ చేశారు. మండలంలో చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్, కండిత కందకాల పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత, కొలతలను సేకరించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ బృందం సభ్యులు శ్రీదేవి, శాంతి, కిరణ్ తదితరులు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, ఏపీడీ నరసింహులు, ఏపీవో రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వలలో చిక్కిన అతిపెద్ద చేప



చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం కట్టలింగంపేట గురున్నాథం చెరువులో చేపలు పడుతున్న మత స్యకారులకు శనివారం పెద్ద చేప చిక్కింది. శనివారం మధ్యాహ్నం చెరువులోకి దిగారు. చేపలు పడుతున్న యెల్లే దశరథం, గణేశ్‌లు వల వేయగా 11 కిలోల బరువు గల (గ్రాస్ కట్) గడ్డి చేప లభ్యమైంది. రెండేళ్ల క్రితం చేప పిల్లలు చెరువులో వేయగా, ప్రస్తుతం 11 కిలోల పైగా బరువు ఉండడంతో ఇంకా చెరువులోని బరువు ఉన్న చేపల కోసం వేట సాగించారు. ఏది ఏమైనా కట్టలింగంపేట గ్రామంలో పెద్ద చేప చిక్కడంతో మత స్యకార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## ప్రీతీ ఆత్మహత్య యత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

కాకతీయ మెడికల్ కాలేజి విద్యార్థిని దారావత్ ప్రీతి ఆత్మహత్య యత్నానికి కారుకులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ విభాగం వీరన్ననాయక్ డిమాండ్ చేశారు. అలాగే ప్రిన్సిపాల్‌పైన సంబంధిత అధికారులపై విచారించి చర్యలు తీసుకోవాలని ర్యాగింగ్‌పై పలుమార్లు కళాశాల యాజమాన్యంతో తెలిపినా పట్టించుకోక పోవడం శోచనీయమని ఇందుకు కారకులైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యవక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ ఆత్మహత్యాయత్నం

ఖానాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలోని నాజీతండా, బోటిమీదితండాలో విధులు నిర్వర్తిస్తున్న ఆశా వర్కర్ నీలా పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాజీతండా సర్పంచ్ తనను వేదిస్తున్నాడని, చంపుతానని బెదిరిస్తున్నాడని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో ఈ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని వారు తెలిపారు.

## ఆలయాల నిర్మాణానికి 10లక్షల50వేల రూపాయల విరాళం



ఖానాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, రామాలయాల నిర్మాణానికి మట్టెపెల్లి రమాదేవి- వెంకటేశ్వర్‌రావులు పదిలక్షల యాభై వేల రూపాయలను విరాళంగా ఇచ్చారని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్, మోహన్‌రావు, కోదాటి విద్యాసాగర్‌రావు, మాధవరావు, వెంకటేశ్వర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల మందు పంపిణి



నెక్కొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమానికి గొర్రెల మేకల పెంపంకం దారు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్యతో కలిసి గొర్రెలకు నట్టల మందు తాపించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గొర్ల కాపరుల అవగాహన సదస్సు సొసైటి అధ్యక్షులు బండి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు, పశువుల పెంపకం దారులు, రైతులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:**




మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని, పేదరికం, ఆర్థిక అవసరాల కోసం ఉపాధి కల్పిస్తామని, మహిళలను, పిల్లలను బలవంతపు వెట్టిచాకిరి, లైంగిక దోపిడి, బానిసత్వం వాటిలోకి దింపి వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయిస్తున్నారని అలాంటి వారికి చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని న్యాయమూర్తి తెలిపారు. శనివారం పాత కొత్తగూడెంలో ఉన్న గౌతమ్‌నగర్‌లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ ప్రసంగిస్తూ... ఆర్థిక అవసరాల కోసం కొంతమంది మహిళలు సెక్స్ వర్కర్స్‌గా మారుతున్నారని అలాంటి వారికి పునరావాసం కల్పించి వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. హిజ్రాలు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని, వారికున్నటువంటి హక్కుల ప్రకారం వారికి పునరావాసం, స్వయం ఉపాధి, పెన్షన్, ప్రభుత్వ పథకాల్లో వారికి సమాన అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నుంచి చీఫ్ పురుషోత్తంరావు, డిప్యూటీ నిరంజన్‌రావు, నాగస్రవంతి, జ్యోతి విశ్వకర్మ, రమేష్ కుమార్ మక్కడ్ కాసాని రమేష్, మెండు రాజమల్లు, రాజేంద్రప్రసాద్, పీఎల్‌వీ రాజమణి, సుభశ్రీలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇటీవల వివాహాలు అయిన గణేష్‌కుంట తండా గ్రామానికి చెందిన మునవత్ అంబికా, మునావత్ ప్రవీణ్‌ల లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరి అయిన 100116 ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కులను జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ గారే నర్సయ్య పంపిణి చేశారు.

## పాఠశాలల్లో విద్యా విధానం మెరుగు పర్చాలి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 25:**



మండల కేంద్రంలోని ధామెర ప్రాథమిక పాఠశాలలో విధ్యావిధానం మెరుగు పరిచే అవగాహన కార్యక్రమం పాఠశాల హెడ్ మాస్టర్ సాల్మన్ అధ్యక్షతన నిర్వహించారు. శనివారం పాఠశాల కమిటికి అభివృద్ధిపై, విధ్యావిదానంపై, మధ్యాహ్న బోజనంపై అవగాహన కల్పించి విధ్యార్ధి విధ్యార్ధుల మధ్య ఆంగ్ల విధ్య తెలుగు అంశాలపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సాతూరి కిష్టయ్య, అధ్యాపకులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ సభను విజయవంతం చేయాలి

**భీమదేవరపల్లి ప్రబాతవార్త ఫిభ్రవరి 25:**



హన్మండ జిల్లా వేలేరు గ్రామంలో ఈనెల 27న జరిగే రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి వర్యులు కెటిఆర్ పాల్గొనే సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు షరీఫుద్దీన్ పిలుపుపిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రియేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ఎలా ఉన్నదో ప్రస్తుతం రాష్ట్రం ఏర్పాడ్డాక ఇప్పుడు ఎలా ఉన్నదో ప్రజలు ఆలోచించాలని, నిరుపేదలకు మైనారిటీలకు కళ్యాణ లక్ష్మి షాధీముభారఖ్ మైనారిటీ గురుకులాలు, సహాయ సహాకారాలు అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సమావేశానకి ఉమ్మడి జిల్లాల నుండి ప్రజలు మైనారిటీ నాయకులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నేడు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**- ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి**

**- సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్**

**పాల్వంచ, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:**



డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాల్వంచలోని కేటీపీఎస్ క్యాంప స్‌లో ఉన్న డీఏవీ స్కూల్ ఆవ రణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్ కోరారు. కేటీపీఎస్ ఉద్యోగులకు, ఆర్టీజన్లు, ఇంజనీర్లు, పత్రికా విలే ఖరుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఉచిత కన్సల్టేషన్, ఉచిత మందుల పంపిణీ, ఉచిత వైద్య నిర్ధారణ పరీక్షలు, ఉచిత శస్త్ర చికిత్సలు ఉంటాయని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుండదని, ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 9000037676, 9000086767, 9000074646, 9504006999 నంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

**పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:**

మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ప్రవేశాల కోసం శనివారం ఎంపికలు నిర్వహించారు. ఐటీడీఏ భద్రాచలం టీడబ్ల్యూడీడీ రమాదేవి పాల్గొని ఎంపికలను ప్రారంభించారు. ప్రతిభ కలిగిన గిరిజన విద్యార్థులకు మంచి అవకావమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థులకు ట్రాక్ సూట్, బట్టలు స్పెషల్ మెనూ అన్ని రకాల వసతులు ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఎంపికలను క్రీడల అధికారి వీరా నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ఎంపికల కోసం బ్యాటరీ టెస్టు 9 అంశాలపై నిర్వహించడం జరుగుతుందని, ఈ బానయటరీ టెస్టులో మెరిట్ వచ్చిన వారికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాల్వంచలో 40 మంది బాలురు, కాచనపల్లి గుండాల మండలంలో 40 మంది బాలికలు, 10 మంది వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి హైదరాబాద్‌లో ప్రవేశం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చందు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, శ్రీనగేష్, మోతిలాల్, హరికృష్ణ, కృష్ణవేణి, రాంబాబు, నాగరాజు, వీరన్న, ప్రసన్న కుమార్‌లు పాల్గొన్నారు.



## నన్ను నమ్ముకున్న వారే నాకు ముఖ్యం

**- పొంగులేటి**

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



పదవులు వున్నా లేకున్నా నన్ను నమ్ముకున్న వారిని ఆదరించటమే నాకు ముఖ్యమని మాజీ పార్లమెంటు సభ్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు, శనివారం మండల కేంద్రంలో పొంగులేటి క్యాంపు కార్యాలయాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే తనకు ముఖ్యమని, ప్రజలతోనే ఉంటానని, తనను నమ్ముకున్న వారి సమస్యల పరిష్కారానికి ఇదోక వేదిక అన్నారు. ఈ కార్యలయం ఎన్నికల కోసం కాదని, 2018 సార్వత్రిక ఎన్నికల లగాయతు పదవులు లేకపోయినా ప్రజల మద్యే ఉంటూ నన్ను నమ్ముకున్న వారికష్ట, సుఖాలలో పాలు పంచుకుంటూ నేనున్నాని ధైర్యం చెపుతున్నాని గుర్తు చేశారు, ఇప్పటికే మూడు నియోజకవర్గాలలోని మండల కేంద్రాలలో క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేశామని, రాబోవు రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోనిఅన్ని నియోజక వర్గాల మండల కేంద్రాలలో క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. పదవులు రావాలి అని భగవంతుడు రాసి ఉంటే అవే వస్తాయని, అందుకు సూత్రదారులు, పాత్రదారులు మీరేనన్న సంగతి తెలియంది కాదన్నారు, ఏ కష్టమొచ్చినా, ఏ బాధ వచ్చినా శీనన్నా అని పిలవగానేమీ కష్టాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, పొంగులేటి వెంట జడ్పీ చైర్మన్ కొరం కనకయ్య, మాజీ డిసిసిబిఅధ్యక్షుడు మువ్వా విజయబాబు, జారే ఆదినారాయణ, తుళ్ళూరు బ్రహ్మయ్య, బొజ్యానాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సర్ప ంచ్ బోడా పద్మ, పర్సా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, అభిమానులు పాల్గొన్నారు,

## ఘనంగా జీవ ధ్వజస్థంభ, విగ్రహ ప్రతిష్ఠ

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో శనివారం ఘనంగా జీవ ధ్వజస్థంభం, శ్రీ సీతారాములవిగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రవాణా శాఖా మంత్రిపువ్వాడ అజయ్ కుమార్, అశ్వారావుపేట శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా మాజీ శాసన సభ్యులు, కాంగ్రేస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ మాటాడుతూ ప్రతిష్ఠా కార్యక్రమాలలో పాల్గొనటం సంతోషంగా ఉందని, ఈ జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం ఉండటం, ఇదే ప్రాంతం నుండి సీతారామా ప్రాజెక్టు ద్వారారైతులకు నీళ్ళందించటంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి మరువ లేనిదన్నారు. స్థానిక నాయకులు చెరుకూరి రవి, రామకృష్ణ, అప్పారావు, శ్రీను కార్యకర్తలు పొల్గొన్నారు,

# పేదల కన్నీళ్లకు బీజేపీ పరిష్కారం చూపుతుంది

## - హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పేదల కన్నీళ్లకు బీజేపీ పరిష్కారం చూపుతుందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ప్రజా గోస-బిజెపి బరోసా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లో భాగంగా వరంగల్ వెస్ట్ నియోజకవర్గం 62వ డివిజన్ పరిదిలోని శక్తి కేంద్రం ఇంచార్జి, జిల్లా ఉపాధ్యక్షులు చిర నర్సింగ్ గౌడ్ అధ్యక్షతన సోమిడిలో జరిగిన బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ పెద్ద అబద్దాల కోరు.. ప్రతి మాటలో అబద్ధము, ప్రతి పనిలో మోసం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే బీఆర్ఎస్ నేతలని ఊర్లల్లోకి రానివ్వకండి నిలదీయండన్నారు. కేంద్ర పార్టీ ఆదేశాలతో కార్నర్ మీటింగ్ కోసం మీ దగ్గరికి వచ్చాము. నాది పక్కనే ఉన్న హుజురాబాద్ నియోజకవర్గం నా గురించి మీ అందరికీ తెలుసు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాను. తెలంగాణ రాష్ట్రంలో మొదటి ఆర్థిక మంత్రి పనిచేశాను. కరోనా కష్ట కాలంలో మీరందరూ ఇళ్లకే పరిమితమైతే ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ప్రజల ప్రాణాలు కాపాడటంలో నావంతు పాత్ర పోషించానన్నారు. కేసిఆర్ బయటికి వెళ్లగొడితే హుజురాబాద్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి అసెంబ్లీకి వెళ్లాను. ఎన్నో సమస్యల గురించి మాట్లాడదామంటే రెండు సార్లు మెడలు పట్టి బయటికి గెంటారు. మొన్న అవకాశం వస్తే అనే ప్రజా సమస్యలను ప్రస్తావించాను. నేను నిలబడగానే మైక్ కట్ చేశారన్నారు. సీఎం కేసిఆర్ సభలో ఉండగా.. అబ్బ దొరికిండని అన్ని అంశాలు ప్రస్తావించాను. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు బాకీలు ఇవ్వాలని అడిగాను ఇస్తా అన్నారు. ఇవ్వలేదు. యూనివర్సిటీ మెస్ ఫీజులు పెంచుతూ అన్నారు. పెంచలేదు. కేసిఆర్ వరంగల్‌లో రెండు రోజులు పడుకొని డబుల్‌బెడ్ రూం ఇట్టు కట్టి ఇస్తా అని మాట ఇచ్చి వెళ్లారు. ఇచ్చారా అమ్మా? ఎవరి జాగలో వాళ్ల ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన కేసిఆర్.. ఇప్పుడు మూడు లక్షలు మాత్రమే ఇస్తా అంటున్నాడు. ధరలు పెరిగాయా తగ్గాయా? ఆయన ఇచ్చే డబ్బులు పునాదులకైనా సరిపోతాయా అని ప్రశ్నించారు.

# మంచి జీవనశైలితో ఆరోగ్యం




ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :

మంచి జీవనశైలితో ఆరోగ్యం అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగం సెమినార్ హాల్‌లో శుక్ర, శనివారం నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు రీసెంట్ ఇన్నోవేషన్స్ ఇన్ హెల్త్ అండ్ లైఫ్ సైన్స్ రీసెర్చ్ ముగింపు సమావేశం విభాగాధిపతి డాక్టర్ మామిడాల ఇస్తారి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకుల నుద్దేశించి ప్రసంగించారు. గొప్ప సాంస్కృతిక సంపద ఉన్న దేశం భారతదేశం, వేల ఏళ్ల కిందటే మన ఋషులు సైన్స్‌ను అందించారన్నారు. మన జీవన విధానంలో మార్పులతో రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. మానవునికి ప్రకృతికి మధ్య నిరంతర పోరాటం జరుగుతూనే ఉంటుందని, విశ్వాసానికి వాస్తవానికి మధ్య ఘర్షణ ఏప్పుడు ఉంటుందని అన్నారు. జీడీపీలో ఆరోగ్యంపై ఖర్చు చాలా తక్కువ అన్నారు. పరిశోధనలు ల్యాబ్‌కు పరిమితం కాకుండా సమాజంలో చేరాలి అన్నారు. విద్యార్థుల ఆలోచనలు విస్తృత పరచాలని, జీవన శైలిమార్పులతో మరణాలు సంభవించే వ్యాధులకు గురవుతున్నాం అన్నారు. విద్యార్థులు మంచి జీవన విధానం అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, యుజీసీ సమన్వయ అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య వెంకటయ్య, ఈసం నారాయణ, శమిత, కనీజ్‌ఫాతిమా, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేటుడిగ్రీ, పీజీకాలేజీలపై చర్యలు తీసుకోవాలి



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలు ప్రభుత్వ, యూనివర్శిటీ నియమ నిబంధనలు పాటించకుండా కొనసాగుతున్నాయని, ఇలాంటి కాలేజీను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ చేస్తూ శనివారం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో కేయూ సీడీసీ డీన్ ప్రొ.వి.రామ చంద్రంకు, కేయూలోని సీడీఎస్ డీన్ ఆఫీసులో ప్రతినిధి బృందంగా వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు మాట్లాడుతూ కేయూ పరిధిలో కొన్ని ప్రైవేట డిగ్రీ, పీజీ కాలేజీలు వద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించకుండా కేవలం విద్యార్థులకు వచ్చే ఫీజు రియంబర్స్‌మెంట్‌కోసం మాత్రమే కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపార్ట్‌మెంట్లలో డిగ్రీ,పీజీ కళాశాలలను కొనసాగిస్తూ డెవలంమెంట్, ప్రాక్టికల్స్, పరీక్ష, ల్యాబ్, లైబ్రరీ యూనివర్శిటీలకు చెల్లించాల్సిన ఫీజులంటూ దళిత, గిరిజన, బడుగు, బలహీనపేద వర్గాల విద్యార్థులను వేధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు కేయూ నాయకులు ప్రవీణ్, బాలకృష్ణ, ప్రేమ్, యాదగిరి, పవన కళ్యాణ్, కృపమని, మానస, నాగ జ్యోతి, సుష్మ, సరిత పాల్గొన్నారు.

# ఒక్కరి కోసం అందరం అందరి కోసం ఒక్కరు




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఒక్కరి కోసం అందరం అందరి కోసం ఒక్కరు అనే స్ఫూర్తితో సహకార సంఘాలు అన్నీ ముందుకు సాగాలని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హన్మకొండలోని లాండ్యార్క్ బ్యాంక్వెట్ హాలక్ష నిర్వహించిన కాకతీయ కోఆపరేటీవ్ శిక్షణ సెంటర్ వారు నిర్వహించిన డిస్ట్రిక్ లెవెల్ సెమినార్‌లో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ చొరవతో సహకార సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయి. చారిత్రాత్మకమైన నగరంలో డిసిసిబి బ్యాంక్, కల్పలత సూపర్ బజార్, త్రిచక్ర సహకార సంఘాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇలాంటి సెమినార్లు మరెన్నో నిర్వహించాలని సహకార సంఘాలను భలోపేతం చేయడానికి తన వంతు సాయం ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.




# క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ర్త్రాష ప్రభుత్వం

## - ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అండ్ కాకతీయ క్రికెట్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కేసిఆర్ క్రికెట్ ఛాంపియన్ సిప్‌లో భాగంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ ప్రారంభించడానికి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను విచ్చేసి, టాప్ వేసి అనంతరం క్రీడాకారును పరిచయం చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్‌ఖాన్, కాకతీయ క్రికెట్ అకాడమీ ఛైర్మన్ ఫారుక్, కాకతీయ క్రికెట్ అకాడమీ ఫౌండర్ ఉదయభాను, షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మొగుల కుమార్, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు అస్లాం వీరు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంత్, రాకేష్, సీనియర్ నాయకులు పరుశురాములు, రాంబాబు, తదిరుపతి, నరేంద్ర, సోషల్ మీడియా ప్రవీణ్, స్నేహిత్, రోహిత్, రాజేష్, ఐలోని, అభిషేక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి దరఖాస్తులు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం రోజున దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఆరు దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించిన సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో, అబ్దుల్ డీఈవో, ఏజాస్, అహ్మద్, డీసీడబ్ల్యూ, డీఆర్డివో శ్రీనివాస్‌కుమార్, ఆర్‌అండ్ బీ రవీందర్, రవీందర్, సీహెచ్‌వో ఈడీ ఎస్సి కార్పొరేషన్ మాధవిలత, అనితారెడ్డి, మెప్మా, నుండి రజిత, దివ్యాంగులు సీడీపీవో మధురిమ, భాగలక్ష్మి, స్వరూప, బీఆర్పీ కోఆర్డినేటర్ శిరీష, సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, జేప రేవంత్‌బాబు, ఏఫ్ఆర్వో రవిక్రిష్ణ, దివ్యాంగుల జేఏసీ కన్వీనర్ నల్లెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై విద్యుత్ మోటర్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



నియోజకవర్గ రైతంగానికి సబ్సిడీ విద్యుత్ మోటర్లను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పంపిణి చేశారు. మంజూరైన యూనిట్లు 5010 మొత్తం సబ్సిడీ 7 కోట్ల 51 లక్షలు. ఇప్పటి వరకు నర్సంపేట రైతాంగానికి పంపిణి చేసిన మోటార్లు 2589, నేడు క్యాంపు కార్యాలయం వేదికగా పంపిణి చేసినవి 300 మోటర్లు మిగిలిన దరఖాస్తు దారులకు త్వరలో అందున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యుత్తమైన నాణ్యత కలిగిన టెక్స్‌మో కంపెనీకి చెందిన మోటర్లను సబ్సిడీపై అందించి రైతు ఆర్థికాభివృద్ధికి అన్ని విధాలా అండగా నిలుస్తూ, అనేక రకాల ఫైలెట్ ప్రాజెక్టులకు నర్సంపేట వేదికైంది. ఈ ప్రాంత వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా చేసిన నిర్విరామ కృషికి ఫలితంగా సాధించిన ప్రగతికి పెరిగిన సాగు విస్తీర్ణమే కొలమానం. పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందించి, లక్ష మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం చేపట్టి కొత్త వరవడిగా, నూతనోత్సాహంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాం. రైతు విజ్ఞాన ఏనాడు కనీసం ఆలోచన చేయని వ్యక్తులు నేడు ప్రభుత్వాన్ని విమర్శ చేయడం కేవలం ఎన్నికల స్టంట్ తప్పా మరొకటి లేదు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ, సంక్షేమాన్ని ప్రతీ ఒక్కరికీ చేర్చే క్రమంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, వ్యవసాయ శాఖ మాత్యులు, అధికారుల సహకారంతో అనేక పథకాల రూపకల్పనతో ముందుకు సాగుతున్నామన్నారు. నాణ్యమైన 24గంటల కరెంట్ అందించే క్రమాన్ని ప్రశంసించక పోగా, కొద్దిసేపు అంతరాయం కలిగిన సాకుగా చూపించి విమర్శలు చేయడం గదు. ఆపదలో అందుబాటులో లేకుండా ఓట్లప్పుడు మేలుకొని కపట ప్రేమలు చూపించే వారి పట్ల మోసపోయేందుకు ప్రజలు సిద్దంగా లేరు. పాలనాదక్షతలో ఎవరు సమర్ధులో తెలిపోయింది. చౌకబారు విమర్శలు చేసి ప్రజల్లో మల కనయ్యే వారు ఆత్మ విమర్శ చేసుకోండి. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయకపోవడం, రైతు వ్యతిరేక చట్టాలతో ఇబ్బందులకు గురి చేసి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తొక్కి పట్టడం లాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ ప్రాంత రైతుల మేలు కొరకు మరింత కృషి చేస్తాం. వారి సంక్షేమమే మాకు ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, పీఎసిఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు హర్టికల్చర్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సైఫ్‌ను వెంటనే ఉరితీయాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రీతి అనే విద్యార్థి ఆత్మహత్య యత్నానికి కారకుడైన సైఫ్‌ను వెంటనే ఉరితీయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ అన్నారు. శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నింధితుడు సైఫ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ మెడికల్ కాలేజీలో చదువుతున్న మెడికో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న గిరిజన విద్యార్థిని ప్రీతిపై ర్యాగింగ్ పేరిట వేదింపులకు గురి చేసి ప్రీతి ఆత్మహత్య యత్నానికి కారణమైన సీనియర్ విద్యార్థి సైఫ్‌ను వెంటనే ఉరి తీయాలని, అతని డిగ్రీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని ప్రీతి పలుమార్లు కళాశాల ప్రిన్సిపాల్, సంబంధించిన యాజమాన్యానికి కంప్లైంట్ చేసిన అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని ప్రీతి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన తన ప్రాణాలతో కొట్టుమిట్టు ఆడుతుంది. అయిన కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు నింధితుడు సైఫ్ మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అని ఇకనైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారణమైన సైఫ్‌పై కఠిన చర్యలు తీసుకొని ముందు ముందు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. బాధితురాలు ప్రీతికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉమేష్, రాకేష్, లోకేష్, హరీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరి



**నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో గల శ్రీవెంకటేశ్వర స్వామి పురాతన దేవాలయాన్ని పునఃనిర్మించుటకు గాను రూ. ఒక కోటి నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా మొదటగా రూ. 50లక్షలను ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసిన తర్వాత రెండవ దఫాగా మరో 50 లక్షలు అనుమతిని తీసుకురావడం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసిన నూతన ఆలయాన్ని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ కమిటికి సూచించారు. భక్తులు ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఇప్పటికే దాతలుగా ఉన్నటువంటి వారిని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపిపి పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాద్యులు, వ్యాపారస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# గత ఎన్నికల హామీలను అమలు చేయాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరంగల్ జిల్లా ప్రజల అభివృద్దికి అనేక హామీలు ఇచ్చి విస్మరించారని కనీసం జిల్లా కేంద్రాన్ని సైతం నిర్మించక పోవడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య అధ్యక్షతన నర్సంపేటలోని స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేషన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా విభజించి కేసిఆర్ ప్రభుత్వం వరంగల్ జిల్లాకు జిల్లా కేంద్రాన్ని సైతం నిర్మించి ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వరంగల్ జిల్లాలో బస చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక హామీలు ఇచ్చి ఆచరణలో విస్మరించారని జిల్లాలో ఏ ఒక్కరికి కొత్తగా ఇంటి స్థలాలు ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవని పారిశ్రామిక అభివృద్ది టెక్స్‌టైల్ పార్కు ప్రారంభించిన ఇంత వరకు అతీగతీ లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సైతం జిల్లా చేసింది ఏమి లేదని ప్రచారం ఆర్భాటంలో మతోన్మాన విభజనకు ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది పేదలు తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న వారికి నేటికి జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, పార్టీ డివిజన్




కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగాల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, సింగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, గాజుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు నూతన సాంకేతిక పరిశోధనలపై దృష్టి సారించాలి

**జయముఖిలో అంబరాన్ని అంటిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



కాలానుగుణంగా వస్తున్న మార్పులతో పాటు ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన సాంకేతిక పరిశోధనలపై దృష్టి సారించాలని ఖ్యాపిజెమిని మేనేజర్ అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక ముగ్గుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో 2016 నుండి 2022 విద్యా సంవత్సరాల్లో చదివిన బీటెక్, ఎంటెక్, ఎంబీఏ విద్యార్థులచే శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయముఖి కళాశాల ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి యాజమాన్యం శంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్‌కుమార్ మాట్లాడుతూ గతంలో కరోనా మహమ్మారి విద్యారంగంలో ముఖ్యంగా విద్యార్థులపై ఎంతో ప్రభావాన్ని చూపిందన్నారు. ప్రస్తుతం కోవిడ్ పరిస్థితులు పూర్తిగా అంతమై తిరిగి విద్యా వ్యవస్థ గాడిలో పడిందన్నారు. ఇలాంటి క్రమంలో విద్యార్థులు భవిష్యత్ భావి తరాల కోసం నూతన సాంకేతిక పరిశోధనలు చేపట్టడం ఎంతో అవసరమన్నారు. అలాంటి విద్యార్థులకు ఉన్నత అవకాశాలు ఎదురు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఈ కళాశాల నుండి ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు వచ్చారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని ఇష్టంతో కులంకశంగా చదవాలన్నారు. కాగా విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళాశాలలో సందడి చేశారు. కళాశాలలో చదివిన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఎంతో ముచ్చటించారు. అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్ వాణి, అకాడమిక్ డీన్ హమీద్‌పాషా, వివిధ విభాగాల అధిపతులు డీ. రజినీకుమార్, హెచ్‌వోడీ జవహార్, సివిల్ హెచ్‌వోడీ గులాం సందని, ఎంబీఏ హెచ్‌వోడీ డా. శ్రీరామ్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్ డా. పుణ్ణం చందర్ డా. వరుణ్, డా. జీ.రామకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఎం.మనోజ్‌కుమార్, ఈసీఈ ప్రొఫెసర్ మస్తాన్, డా.సంధ్యారాణి, వివిధ విభాగాల అధ్యాపకులు, సుమారు 600 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన కేసిఆర్

**నర్సంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



నీల్లు, నిదులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణలో ప్రజా సంక్షేమాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ విస్మరించారని బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. నర్సంపేట పట్టణ కేంద్రంలోని సాయి నగర్ 22వ వార్డులో శుక్రవారం రాత్రి ప్రజా గోస... బిజెపి భరోసా శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను నెరవేర్చాలని హామీలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. నాడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో లక్షల కోట్ల అప్పుల మయంగా మారిందన్నారు. కుటుంబ పాలనతో నియంత పోకడలతో తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. సొంత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఆలపేని కేసిఆర్ ఆఫ్‌కి బార్ కిసాన్ సర్కార్ ఎలా సాధిస్తున్నది ప్రశ్నించారు. కేంద్రంలోని నరేంద్రమోడి సారథ్యంలో ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వైఎస్సార్‌టిపి చేయూత

**50 కిలోల బియ్యం అందజేత**
**కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం**
**జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి**



**తాడ్వాయి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిర్వాయిముడి పురుషోత్తం సోదరుడు తిర్వాయి ముడి రవి మృతి చెందగా వైఎస్సార్‌టిపి ములుగు జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆ పార్టీ శ్రేణులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన పల్నాటి ఎర్ర లాలయ్య, దానక బుచ్చయ్యలు కూడా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్ట సుఖాల్లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ పాలుపంచుకుంటుందని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మేడిశెట్టి నర్సింహయ్య, మండల అధ్యక్షులు బాగే నరసింహులు, నాయకులు అర్రెం క్రిష్ణ, నూరు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఔదార్యం...**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన తాడ్వాయి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పురుషోత్తం సోదరుడు రవి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ శనివారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌ను సత్కరించిన బిఆర్ఎస్ నేత



**తంగళపల్లి, ప్రభాతవార్త :** జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ అఖిల్ మహజన్‌ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూలుగొండ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ మేరకు ఎస్పీతో శ్రీనివాస్ దివ్యాంగుల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన 92కు సంబంధించిన 2016 చట్టాన్ని ప్రతి పోలీస్ స్టేషన్‌లో అమలుచేసి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఎస్పీ స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న సందీప్ కుమార్ సుల్తానియా



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా శనివారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు. వారి వెంట జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అధికారులు ఉన్నారు.

## జాతీయ కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌లో జరుగుతున్న భారత జాతీయ కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన వెంట పిసిసి కార్యవర్గ సభ్యులు నాగుల సత్యనారాయణగౌడ్, అంజయ్య ఉన్నారు.

## పేకాట శిబిరంపై దాడి పలువురు అరెస్టు

**జఫర్‌గడ్, ఫిబ్రవరి25ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పుగల్ గ్రామశివారులో పేకాట శిబిరంపై దాడిచేసి పలువురిని అరెస్టుచేయడం జరిగిందని ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1950నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## అందని ద్రాక్షలా డబుల్ బెడ్రూం ఇండ్లు

**-ప్రభుత్వాలు మారినా బతుకులు మారలే**
**-అడి ఆశలైన డబుల్ ఇంటి కళ!**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కన్నాయిగూడెం మండలంలోని నిరుపేద ప్రజలకు అందని ద్రాక్షలా మారాయి. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్నదే తప్ప అర్హులను గుర్తించి ఇవ్వడం లేదు. ఏండ్లు గడుస్తున్నా ఒక ఇల్లు కూడా ఇచ్చారో లేదో తెలీదు. ప్రజలు ఇప్పుడా అప్పుడా అన్నట్లు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. మండలంలో పేదలు తల దాచుకోవడానికి సరైన గూడు కూడా లేదు గత ప్రభుత్వాలు నాటి నుంచి వేడుకుంటున్నామని అయినా ఎవరూ పట్టించుకున్న దాఖలాల్లేవని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా వస్తాయని అధికారులు ఆశ చూపించారు. కాని అవి కూడా అందలేదు. ఇప్పుడు డబుల్ బెడ్రూం ఇళ్ల పథకం టిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులకు ఇస్తానంటుంది కాని ఇప్పటి వరకు ఇవ్వలేదంటూ కన్నాయిగూడెం మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మా పేదోళ్ల తల రాతలు మారడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం కళ్ల కాయలు కాసేలా ఎదురు చూస్తున్నామని, ఇప్పటికైనా సకాలంలో జిల్లా కలెక్టర్ స్పందించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి, అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

# ములుగు వార్త

## నల్లెల కుమారస్వామి మృతి

**మున్నూరు కాపు సంఘానికి తీరనిలోటు**
**సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్**



**ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** నల్లెల కుమారస్వామి మృతి మున్నూరు కాపు సంఘానికి తీరనిలోటని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. కుమార స్వామి మృతి సమాచారం తెలుసుకొని ఆదివారం ఆయన హాజరై చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమార స్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా, టాటా ఏసీ అసోసియేషన్, మేస్త్రీల సంఘం జిల్లా అధ్యక్షునిగా పేద ప్రజలకు అండగా ఉంటూ ఎంతో మందికి సేవ చేసిన ఆయన మృతి చెందడం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పరమేశ్వర్ పటేల్, పైడాకుల అశోక్ పటేల్, సకినాల శశికాంత్ పటేల్, పిట్టల మధుసూదన్ పటేల్, సిరికొండ బలరాం పటేల్, మిల్కూరి ఐలయ్య పటేల్, గందె శ్రీను పటేల్, సుంకరి రవీంద్ర పటేల్, మామిడిశెట్టి కోటి పటేల్, గంప్రత్ జయకర్ పటేల్, మున్నూరు కాపు సంఘం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయానికి రూ.10,016 విరాళం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** శ్రీకంఠ మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.10016 బొమ్మగాని జగదీశ్వర్ హైమావతిలు విరాళంగా అందించారు. శనివారం మండలంలోని పసర రగామంలో రాంపూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ఖర్చుల నిమిత్తం పస్రా గ్రామస్తులైన శ్రీ బొమ్మగాని జగదీశ్వర్ గౌడ్, హైమావతి దంపతులు ఆలయ నిర్మానం కోసం రూ.10016 విరాళంగా అందజేశారు. శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆయల కమిటీ సభ్యులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పసర సంఘం అధ్యక్షులు జక్కురాజు గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిలాల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, కక్కరల శ్రీనివాస్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం యువజన విభాగం జిల్లా కో కన్వీనర్ జక్కు రణదీప్ గౌడ్, బొమ్మగాని కృష్ణ ప్రసాద్ గౌడ్, బొమ్మగాని చరణ్ తేజ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు..

**కురవి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం దొంగదొపు, వసంతోత్సవం, త్రిశూలస్నానం, ఏకాంతసేవలు, నాగవెల్లి కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా గ్రామ శివాలయం వద్దకు తీసుకెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వామివారు పారువేటకు బయలుదేరినప్పుడు అమ్మవారి ఆభరణాలు దొంగలించిన దొంగను పట్టుకొని అతనికి దేహశుద్ధి చేసిఅనంతరం అతన్ని సత్కరిస్తారు. దీనినే దొంగదొపు అంటారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు అమ్మవారు గ్రామపూరవీదుల గుండా విహరిస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు.

**త్రిశూల స్నానం:**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బుక్కగులాలు చల్లుకొని వసంతోత్సవం జరుపుకున్న విగ్రహాలను కురవి పెద్దచెరువు వద్దకు తీసుకెళ్లి అస్త్ర తీర్థం మహాపుణ్యం త్రిశూలోకేసు పావనం పుణ్యా పుణ్యఫలం తీర్థం మంగళానాంచ మంగళం అను మంత్రంతో స్నానాన్ని ఆచరిస్తారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ప్రత్యేకశావపై వెంచేసి వివిధ రకాల వాయిద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు. అనంతరం ఉత్సవ మూర్తులను ఆలయ ముఖమంటపంలో ఉంచి స్వామివారి ఆభరణాలను తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు దీనినే నాగవెల్లి అంటారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ శర్మ, వేద పండితులు శ్రీకర్, అర్చకులు శ్రీనివాస్‌శర్మ, విజయ్‌కుమార్‌శర్మ, పుణ్యమూర్తి, శివుడు, రవితేజ, శ్రీకాంత్, బాలకృష్ణ, ఆలయ సిబ్బంది రవి, పలువురు భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లు పూర్తి చేయాలి

## కార్యాలయ బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ ఛీప్‌విఫ్ ఎమ్మెల్యే వాస్యం వినయ్ భాస్కర్



**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 25:**

దినసరి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ఛీప్‌విఫ్ ఎమ్మెల్యే వాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం జిల్లా కార్మిక శాఖ అధికారులతో అతవసర సమావేశం నిర్వహించి కార్యికుల సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులకు సంబందించి నిలిచిపోయిన క్లైమ్‌లు, ఇన్సూరెన్స్ డబ్బులు, వెంటనే కార్మికులకు అందేలా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భాద్యతతో నడుస్తుందని ప్రభుత్వం నుండి రావాల్సిన ఎలాంటి బెన్ఫిట్స్ అయినా వెంటనే కార్మికులకు అందేలా చూడడం మన భాధ్యత అని అన్నారు. టిబిఎస్‌ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంజాల మల్లేశం మాట్లాడుతూ జిల్లా కార్మికులతో కలిసి ప్రభుత్వ ఛీప్‌విఫ్ ఎమ్మెల్యే వాస్యం వినయ్ భాస్కర్‌కు కార్మికుల గోడు వివరించామని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఏజెంట్ల పేరుతో అసలైన కార్మికులకు అన్యాయం జరుగుతుందని బోగస్ కార్డులను ఏరి వేయాలని ఏదో ఒక అనాదికారిక సంఘాల పేరుతో కార్మిక కార్యాలయాల్లో పెత్తనం చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్, కోశాధికారి పెద్ది తిరుపతి రెడ్డి, టౌన్ అధ్యక్షులు బిక్షపతి, కొండయ్య, శివ కుమార్, తవిందర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# 58వ జివో ప్రకారం

# గుడిసే వాసులకు క్రమబద్ధీకరించాలి

## రంగసాయిపేట ఎరియా కార్యదర్శి ఎం.సాగర్

**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 25:**

సిపిఎం రంగసాయిపేట ఏరియా కమిటి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ముఖ్య అతిధిగా ఏరియా కమిటి ప్రధాన కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 59జివో ప్రకారం ప్రభుత్వ భూములు క్రమభద్ధీకరించాలని సర్క్యులేశన్ విడుదల చేసింది. ఈ జీవోతో పాటు 58జివో ప్రకారం రాష్ట్రంలోని పేద ప్రజలకు 125గజాల ప్రభుత్వ భూములు ఉన్నాయో అ భూములన్నీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఉధ్యమాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 58,59 జివోలను తీసుకు వచ్చిందని ఆ జివోల ప్రకారం పేదల చేతుల్లో ఉన్న భూమలన్నీ క్రమబద్ధీకరించాలని అన్నారు. ప్రభుత్వం భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టమెట్టి పేదల గుడిసెలపై నిర్భందం విధించడం సరైన పద్ధతి కాదని అన్నారు. పేదల



చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను రెగ్యులేజేషన్ చేయాలని వరంగల్‌లో సుమారు 25వేల మంది గుడిసెలు వేససుకుని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం గుడిసె వేసుకున్న పేదలకు పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటి సభ్యులు గణిపాక ఓదెలు, మాలోతు ప్రత్యూష, డి.సాంబమూర్తి, ఎం.జ్యోతి, కెవిఎస్ ఏరియా కమిటి కార్యదర్శి ఉసిల్ల కుమార్, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో కాలిబాటల వల్ల ఎంతో మేలు

## ములుగు జిల్లా డిఎఓ గౌస్ హైదర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

వరిపంటలలో నాటిన రెండు మూడు రోజుల వ్యవధిలో కానీ బాటలు తీయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని ములుగు జిల్లా డీఏఓ గౌస్ హైదర్ అన్నారు. శనివారం మండలంలోని ముత్తాపూర్‌గ్రామంలో పలు వరి పంట వ్యవసాయ క్షేత్రాలను గౌస్ హైదర్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఏఓ గౌస్ హైదర్ రైతులతో మాట్లాడుతూ.. పలు సూచనలు, సలహాలు చేశారు. పొలంలో ప్రతి రెండు మీటర్లకు లేదా 20 సెంటీమీటర్లకు కాలిబాటలు తీయడం వల్ల ఎరువులు, పురుగు మందులు పిచికారి తెరలు పోకుండా సులభం అవుతుందన్నారు. సుడిదోమ ఉధృతి నిఆరణకు ఈ కాలి బాటలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గాలి సూర్య రష్మి వెలుతురు మొక్కలకు సమృద్ధిగా అందుతుందని తెలిపారు. ఈ సీజన్ వరిలో కండం తోలుచు పురుగు, వరి ఉల్లికొడు ఉధృతి బాగా ఉంది అని దీని నివారణకు కర్భాప్యూరాన్ 3జి గుళికలు ఏకరనికి 10కేజీలు లేదా కర్టాప్‌హైడ్రో క్లోరైడ్ 50 ఎస్‌సి 2జి/లీటర్, ఫోరేట్ 10 కేజీలు ఏకరాంకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మందులు పిచకారి చేయాలని సూచించారు. వరి పంటలో వచ్చే వివిధ రకాల తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. మండలంలోని రైతులు ఆయిల్ ఫాం మొక్కల సాగుకు ఆసక్తి ఉన్న రైతులు అప్లికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జితేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు గోపాల్‌రెడ్డి, దాదాసింగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతుల్లేని వాటర్‌ప్లాంట్లు

# పట్టించుకోని అధికారులు




**తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఐఎస్ఐ అనుమతుల్లేని వాటర్‌ప్లాంట్‌లు అనేకం ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికుడు వెంకన్న శనివారం హైద్రాబాద్‌లోని లోకాయుక్త కార్యాలయంలో పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ఎలాంటి అనుమతుల్లేకుండా, నీటిశుద్ధి సక్రమంగా చేయకుండా, నీటి పరీక్షలు జరుపకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తక్షణమే అలాంటి వాటర్‌ప్లాంట్‌లను మూసివేయాలని కోరారు. అనాధికారికంగా ప్లాంట్లు నిర్వహిస్తున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై లోకాయుక్త పిర్యాదును స్వీకరించిందని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుంటామని పెర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# స్పందించిన అధికారులు

## 'వార్త' కథనంపై రోడ్డుగుంతల పూడ్చివేత



**దంతాలపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

గత కొన్ని నెలల నుండి వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట ప్రాంతాల వైపు వెళ్లే ప్రధాన రహదారి కేంద్రమైన మండలకేంద్రంలో రహదారులు గుంతలమయం కావడంతో అనేక ప్రమాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 3న వార్త దినపత్రికలో జాతీయ రహదారులకు ప్రజల అవస్థలు అనే కథనం వెలువడింది. అందుకు సంబందిత శాఖ అధికారులు ఆలస్యమైనప్పటికీ స్పందించి రోడ్లపై పడిన గుంతలను పూడ్చారు. దీంతో మండల ప్రజలు 'వార్త' దినపత్రిక పై ప్రశంసలు కురిపించారు.

## ప్రజల గోస తెలుసుకోడానకు

# స్ట్రీట్ కార్నర్ సమావేశాలు

## బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సరెందర్ రెడ్డి

**భీమదేవరపల్లి ప్రబాతవార్త ఫిభ్రవరి 25:**

తెలంగాణ ప్రజల గోస తెలుసుకోడానకే బిజెపి ప్రజాగోస బిజెపి భరోస కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సరెందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పైడిపెల్లి ప్రధ్వీరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గల్లీ నుండీ రాష్ట్ర రాజధాని వరకు ప్రస్తుతం ఎన్నికలు లేవని పార్టీ ప్రచారం కోసం కాదని తెలంగాణ ప్రజలు గోస తెలుసు కోడానికి భూతు స్థాయి నాయకులను బలపర్చడానికి ఈ స్ట్రీట్ కార్నర్ సమావేశాలని ధీనితో స్థానికంగా నాయకత్వం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుస్నాబాద్ ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, సంపత్, ఉప్పుల కుమారస్వామి, బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తేనేటి విందుకు హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

## పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు, నాయకులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ 26వ డివిజన్లోని లక్ష్మీపురంకు చెందిన బిజెవైఎం వరంగల్ తూర్పు కన్వీనర్ గోవిందుసింగ్ ఆత్మీయంగా తేనేటి విందుకు ఆహ్వానించినందుకు గాను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్ గోవింద్ సింగ్ ఇంటి వద్ద ఉన్న సిక్కుల ఆరాధ్య గురుదైవమైన గురునానక్ గురుద్వార్ దేవాలయంలో వారి సాంప్రదాయ ప్రకారం తలపాగ చుట్టి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండి సంజయ్, అభిమాని అయిన గోవిందు సింగ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి తేనేటీ విందులో పాల్గొని కాసేపు వారితో ముచ్చటించారు. అనంతదరం ఆయనకు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి తన అభిమానిన్ని చాటుకున్నాడు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొంటూ నాయకులకు వెన్నుదండగా ఉంటూనే నన్ను అభిమానించే గోవింద్సింగ్ ఇంటికి స్వయంగా వస్తానని ఇటీవల మాట ఇవ్వడం జరిగిందని అందుచేతనే శనివారం ఆయన ఇంటికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్రావు, పద్మ, అధికార ప్రతినిధి రాకేష్రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్రావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గోదాసి చిన్న సిక్కు మత పెద్దలు సంఘం సభ్యులు డివిజన్ నాయకులు కొమ్మాకుల నాగరాజు, రంజిత్ సింగ్, హర్భజన్సింగ్, పందిరి కిరణ్, తిలక్, భీమ్, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.








# దత్తసాయి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**భీమదేవరపల్లి ప్రబాతవార్త ఫిభ్రవరి 25:**
మండల కేంద్రం కొత్తపెల్లి గ్రామంలోని శ్రీ దత్తసాయి ఆలయంలో శనివారం ఎనిమిదవ వార్షికోత్సవం సంధర్భంగా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. ఈ వేడుకలకుహుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు, జడ్పీ చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్లు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరూ సు:ఖ సంతోషాలతో ఉండాలని అందరికి ఆ భగవంతుని ఆశిస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెట్పిటిసి వంగ రవి, మాజీ పోలీస్ ఆఫీసర్ రాజిరెడ్డి, ముల్కనూర్ దత్తసాయి భక్తుడు మిఠాయి శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు ఉత్సావ కమిటి సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

## 66వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్

**హసన్పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 25:**
తెలంగాణ ప్రభుత్వం పశువైద్యం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల ఉచిత నట్టల నివారణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని 66వ డివిజన్ బిర్ఎస్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన నట్టల నివారణ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు నట్టల మందులను వాడాలని ఏదైనా సంధేహం ఉంటే సంభందిత వైధ్యులను సంప్రదించాలని అన్నారు. ఈ సంధర్బంగా డివిజన్ మండల రైతులకు నట్టల మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల సదానందం, యూత్ నాయకులు వేల్పుల సాయికుమార్ యాదవ్, కందురూరి సాయి చంద్, పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయాలి

## యూనివర్సిటీ విద్యార్థి సంఘాల డిమాండ్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ జిల్లాలో ఇటీవల సంచలనం సృష్టించిన గిరిజన బిడ్డ కాకతీయ మెడికల్ కళాశాలలో పీజీ చేస్తున్న ధారవత్ ప్రీతి ఆత్మహత్యయత్నం కేసులో ప్రధాన నింధితుడు సైఫ్ని ఉరి తీయాలనీ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు కాకతీయ మెడికల్ కళాశాలను ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడికొ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యయత్నానికి కారకుడైన సైఫ్ని ఉరి తీయాలని అలాగే ముందు నుండి ప్రీతి విషయంలో బాధ్యత రహితంగా విధులలో నిర్లక్ష్యం వహించిన అనేస్తేషియా హెచ్వోడి నాగార్జునరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మోహన్దాస్, ఏంజిఎం సూపరింఎడంట్ చంద్రశేఖర్లను వెంటనే నిధుల నుండి సస్పెండ్ చేసి వారి మీద కేసులు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ బాద్యులు ఉషన్నాయక్, బాలాజీనాయక్, జవహార్నాయక్, ఫణి సిద్దు, ఈర్యానాయక్, భాస్కర్నాయక్, స్వామినాయక్, అశ్విన్రాథోడ్, సురేష్నాయక్, సుమన్నాయక్, నవీన్నాయక్, అనిల్ నాయక్ పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబ పాలన ఇక తెలంగాణలో చెల్లదు

## గారడి మాటు ప్రజలు ఇంక ఎన్నాల్లు వింటారు
## కెసిఆర్ మాటు వినివిని ప్రజలు విసిగి పోయారు
## మాజీమంత్రి వర్యులు ఎమ్మెల్యే ఈటెల రాజెందర్

**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 25:**
కెసిఆర్ చెబుతున్న గారడి మాటలు తెలంగాణ ప్రజలకు వినివిని విసిగి పోయారని కుటుంబ పాలనకు రాష్ట్రంలో దగ్గర పడిందని మాజీమంత్రి వర్యులు హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ అన్నారు. శనివారం వరంగల్ తూర్పులోని 40వ డివిజన్లో శిరసాగరపు రవినాథ్, 41వ డివిజన్లో కొల్లూరి యోగానంద్ 38వ డివిజన్ పుప్పాల రాజెందర్, 17వ డివిజన్ కైరిక రవి ఆధ్వర్యంలో పలు డివిజన్లల్లో నిర్వహించిన శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గల్లీ నుండి రాష్ట్ర రాజధాని వరకు ప్రస్తుతం ఎన్నికలు లేవని పార్టీ ప్రచారం కోసం కాదని తెలంగాణ ప్రజలు గోస తెలుసు కోడానికి భూతు స్థాయి నాయకులను బలపర్చడానికి ఈ స్ట్రీట్ కార్నర్ సమావేశాలని ధీనితో స్థానికంగా నాయకత్వం బలపడుతుందని అన్నారు. ఎన్నికలు రాగానే గారడి మాటలు చెప్పి తిరిగి అధికారంలోకి రావాలని టిఆరెస్ను బిఆర్ఎస్గా మార్చినంత ఈజీగా పార్టీని మాటలను మార్చినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. నియోజక వర్గ స్థాయిలో ఎమ్మెల్యేతో పాటు అనుచరులు కార్పోరేటర్ల అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమంతో బిఆర్ఎస్ అక్రమాలను ప్రజలకు తెలపాలని కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని ఇంచార్జీలకు కార్యకర్తలకు నాయకులకు సూచించారు. వరంగల్ నగరంపై కెసిఆర్ ఎలాంటి దృష్టి పెట్టడం లేదని హైద్రాబాద్ తర్వాత అతి పెద్ద నగరం అయిన వరంగల్ కు ఏటా మూడు వందల కోట్లు కెటాయించడం గాలికి



వదిలేశాడని అన్నారు. డబుల్ బెద్రూమ్స్, ఇండ్లు లేవని తెలంగా తెచ్చింది కేసిఆర్ కుటుంబం మాత్రమేనని అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడని కుటుంబ సాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్న మైందని అన్నారు. తన కుటుంబంలోనే నిరుధ్యోగులు ఉన్నట్లుగా ప్రతి ఒక్కరూ మంత్రి పదవులు తీసుకున్నారని తెలంగాణలోని నిరుధ్యోగులను మాత్రం ఉధ్యోగులు ఇవ్వకుండా ఆత్మ హత్యలు చేసుకోవాలని చోధ్యం చూస్తున్నాడని అన్నారు. తూర్పులో అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు సహచర నాయకుల భూకబ్జాలు పెరిగి పోయాయని సామాన్యులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని అధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి దేశ అభివృద్ధికి కృషి చేయాలని దీనికి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కార్యోన్ముకులై పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, రాష్ట్ర నాయుకులు ఎర్రబెల్లి ప్రధీప్రావు, అచ్చ విద్యాసాగర్, బాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, భైరి శ్యాం సుందర్, కొప్పు జయంతి వరంగల్ తూర్పు బిజెపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ నేషనల్ విన్నర్ పెండ్యాల నితీష్

## ఘనస్వాగతం పలికిన మండల యువత

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 25:**
తమిళనాడులోని కోయంబత్తూర్లో జరిగిన నేషనల్ త్రోబాల్ పోటీల్లో మండల గ్రామానికి చెందిన పెండ్యాల నితీష్(22) విన్నర్గా సాధించి కోయంబత్తూర్లో సింగారపు బాబు దగ్గర శిక్షణ పొంది నేపాల్లో జరిగిన ఇంటర్ నేషనల్ త్రోబాల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి శనివారం మండలానికి తిరిగి వచ్చాడు. ఈ సంధర్బంగా మండలానికి చెందిన యువత ప్రజలు పూలమాలలు వేసి బాంబుల పేల్చి స్వీట్లు పంచి త్రివర్న పథాకంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం పెండ్యాల సతీష్ మాట్లాడుతూ ఇంటర్ నేషనల్ త్రోబాల్ పోటీలో భారతదేశం నుండి ఏడుగురు క్రీడాకారులు పాల్గొన్నారని అందులో ఇద్దరికి మాత్రమే గోల్డ్మెడల్ సాదించే అవకాశం దక్కిందని అందులో నేను ఒక్కన్ని అని తెలిపారు. చిన్నప్పుడే తండ్రిని కోల్పోవడంతో ఆర్ధికంగా కొంచెం వెనక బడటం కొంత జాప్యం జరిగిందని అప్పటికి కొందరి సహాయ సహాకారాలతో నేషనల్ వరకు చేరుకోగలిగానని అన్నారు.

**మంజుల రెడ్డి సహాయం మరవలేనిది:**
ఆర్థికంగా వెనకబడ్డ కారణంగా క్రీడల్లో మెరుగు పరుచుకోవడం కొంచం ఆలస్యం అయ్యిందని ఆ సమయంలో సామాజిక వేత్త మంజుల రెడ్డి ఆర్ధికంగా ఆదుకోవడం కాకుండా మానసికంగా ధైర్యాన్ని నింపిందని అన్నారు. తను ఆదుకోక పోయేదుంటే చాలా కష్ట పడాల్సి వచ్చేదని ఆమే సహాయంతోనే ఇంటర్ నేషనల్లో గోల్డ్ మెడల్ సాధించానని ఈ సంధర్బంగా ఆవిడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇలాంటి ఆణిముత్యాలను ఆదరించాలని ప్పుడే వారు దేశం గర్వించ దగ్గ వండర్ సృష్టిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు మంజుల రెడ్డి, గ్రామ పర్పంచ్ భాస్కరరావు, ఎంపిటిసి యశోధ రాజేశ్వర్రావు, గ్రామ నాయకలు మండల నాయకులు గోపాల్పూర్ యువకులు పాల్గొన్నారు.



## ప్రార్థన మందిరం ప్రారంభం



భూపాలపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని జవహర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ముస్లీం మత పెద్దల ప్రార్థన మందిరంను శనివారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సీఎం కే సీఆర్ ముస్లీం, మైనార్టీ సోదరులకు పెద్ద పీట వేశారని, ప్రతి గ్రామంలో ఖబరీస్తాన్, మసీదులు పూర్తి స్థాయిలో నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం కాసింపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించగా ఎంఎల్ఏ హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండ్ర దంపతుల చిత్ర పటానికి పాలాభిషేకం



భూపాలపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంకు ట్రాఫిక్ సమస్యను నివారించటం కోసం బైపాస్ రోడ్డుకు నిధులను మంజూరు చేయించినందుకు ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చిత్ర పటాలకు నాయకులు, కార్యకర్తలు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటి చైర్ పర్సన్ సెగ్గెం వెంకట రాణిసిద్దు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ రోడ్డు నిర్మాణంకు రూ. 135 కోట్లను కేటాయించుటకు కృషి చేసిన గండ్ర దంపతులకు పట్టణ ప్రజలు ఋణపడి ఉంటారని వెల్లడించారు. రోడ్డు ఏర్పాటుతో ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పట్టడంతో పాటు సమీప గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



చిల్పూర్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యాశాఖ ద్వారా మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి నిధుల నుంచి రూ.23. 49లక్షలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.12.40లోలు మొత్తం రూ.35.89లక్షల అంచనా వ్యయంతోచేట్టిన మౌళిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ మారేపల్లి తిరుమల అధ్యక్షతన స్థానిక ఎంపీటీసీ మారేపల్లి లలితా దేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లా డుతూ గురువు దేవుడితో సమానం అని, విద్య వజ్రాయుధం లాంటిదని, చదువునకల సమస్యలకు పరిష్కారం అన్నారు. రాష్ట్రంలో 1001 రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించి ఒక్కో విద్యార్థి మీద రూ.1.20లక్షల ఖర్చు చేస్తూ విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉచిత ఆంగ్ల విద్య అందిస్తున్నారని తెలిపారు. మనబడి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో చాలా వరకు ప్రభుత్వ పాఠశాలలు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను శనివారం రాజవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.35.89లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిదులు, నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## బాలికలు చదువు, కెరియర్‌పైనే దృష్టిసారించాలి




జనగామ టౌన్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :

బాలికలు చదువు, వారి కెరియర్ గురించి ఆలోచన చేయాలని, అలాగే ఎలాంటి సమస్యలు వచ్చినా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ధైర్యంగా చెప్పాలని అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి సిహెచ్. నర్మద అన్నారు. జిల్లా న్యాయసేవా అధికారసంస్థ జనగామ ఆధ్వర్యంలో శనివారం నేషనల్ లీగల్‌సెల్ అథారిటీ వారి ఆదేశానుసారం ట్రాఫికింగ్ అండ్ కమర్షియల్ సెక్సువల్ అపెన్స్ 2015 అనే అంశంపై ఎస్ఆర్ఆర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్. నర్మద పాల్గొని బాలబాలికలనుద్దేశించి ప్రసంగిస్తూ బాలికలు ఇంస్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సప్‌లలో ఫోటోలను అప్‌లోడ్ చేయవద్దని, దానివలన రాబోయే నష్టాల గురించి పూర్తిస్థాయిలో వారికి అవగాహన కల్పించారు. బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ధైర్యంగా చెప్పాలన్నారు. ముఖ్యంగా టీనేజ్ లో ఉన్న బాలికలు చదువు, వారి కెరియర్ గురించి తప్ప వేరే గురించి ఆలోచన చేయవద్దన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజు తదితరులు పాల్గొన్నారు.




## కాసింపల్లిలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కాసింపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మొగుళ్లపల్లి జడ్పీటీసీ, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. ముదిరాజ్‌లు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తోటి దేవేందర్, జోరు సాయికుమార్, చాడ కృష్ణస్వామి, సాంబయ్య, బోయిని సాంబయ్య, దార్ల ఆనంద్, జోరు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన



భూపాలపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డు రాజీవ్‌నగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించగా కౌన్సిలర్ మేకల రజితమల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని, అదే విధంగా గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంకు 5 కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ భారతి, విమల, రమ, సరోజ, మంజుల, చంద్రకళ, రాజమణి, వెంకాయమ్మ, శిరీష, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిసంఘానికి ఫ్రీజర్ అందచేత




జఫర్‌గడ్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :

మండలంలోని కూనూరు గ్రామంలో రెడ్డిసంఘానికి మూలగుండ్ల ఉప్పుల్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు మూలగుండ్ల అజయ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి రూ.45వేల విలువచేసే ఫ్రీజర్‌ను ఉచితంగా రెడ్డిసంఘానికి అందించారు. అంతేగాకుండా గ్రామంలో ఉపయోగించుకోవచ్చునని వారు తెలిపారు. ఉప్పుల్‌రెడ్డి కుటుంబ సభ్యులు రెడ్డిసంఘం అధ్యక్షులు బేతెల్లి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పల్లె శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మూలగుండ్ల తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రెడ్డిసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## నిమ్మగూడెం అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ...

మహాముత్తారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాలను యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్ శనివారం తనిఖీ చేశారు. గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసినట్లు వారు పేర్కొన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఖాదీర్ కుటుంబానికి న్యాయం చేయాలి..

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో కాటారం మండల నాయబ్ తాసీల్దార్ రామ్మోహన్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఖాదీర్ మరణానికి కారణమైన పోలీసు యంత్రాంగం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ సంబంధిత పోలీస్ అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖాదీర్ కుఉటుంబానికి అన్ని రకాల బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా, కోడిపల్లి సందాన్ సింగ్ తదితరులు ఉన్నారు.

## కాటారంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల ప్రధాన కూడలిలో శనివారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్, కవితలపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు వారు తెలిపారు. వారివెంట తెలంగాణ వెంకటేశ్వర రావు, బండం రాంరెడ్డి, దబ్బేట రాజేష్, మందల లక్ష్మారెడ్డి, డోలి అర్జయ్యా, జిల్లెల మల్లేష్, ఆత్కూరి బాలరాజు, దుర్గం మల్లయ్యా, అనుమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సీలో వైద్యం అందక మహిళ మృతి

**-పేరుకే పెద్దాసుపత్రి అంటే ప్రజల ఆగ్రహం..**

**-సకాలంలో వైద్యం అందక మృతి చెందినట్లు ఆరోపణలు**

మల్హార్‌రావు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఛాతినొప్పితో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ఆకుల లక్ష్మీ(58)అనే తాడిచర్ల గ్రామానికి చెందిన మహిళ శనివారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..తాడిచర్ల బిసీ కాలనీకి చెందిన ఆకుల లక్ష్మీ ఉదయం కూలీ పనికి వెళ్తుండగా ఛాతి నొప్పితో ఒక్కసారిగా స్పృహ కోల్పోయింది. వెంటనే గమనించిన తోటి కూలీలు తాడిచర్ల పిహెచ్‌సీకి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో వైద్యాధికారి లేకపోవడంతో కనీసం ప్రాథమిక వైద్యం సైతం(సిఆర్‌పి) చేసే వారు లేకపోవడంతో మృతి చెందింది. మూడు నెలలు గడుస్తున్నా వైద్యాధికారి నియామకం చేయకుండా జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగానే తమ తల్లి మృతి చెందిందని ఉన్నతాధికారులు ఆసుపత్రిలో వైద్యాధికారి నియామకం చేసి ఉంటే తమ తల్లి బ్రతికి ఉండేదని లక్ష్మీ కుమారులు రవి, ఓదేలు వాపోయారు. తాడిచర్ల పిహెచ్‌సి పేరుకే పెద్ద ఆసుపత్రా..?అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు లేని ఆసుపత్రిని జిల్లా అధికారులు ఎందుకు కొనసాగిస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ప్రాణాలకంటే అధికారులకు సైతం లెక్క లేదా అని మండిపడ్డారు. మరో ప్రాణం పోకముందే ఉన్నతాధికారులు స్పందించి వైద్యాధికారి నియామకం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు..

**-బండి సంజయ్ వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి..**

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

కాటారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో బిజేపి నిర్వహించిన సమావేశానికి బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేరుకొని బిఆర్ఎస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి కేసిఆర్‌పై ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్రగ నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి తెలిపారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని వారి స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టేలా ఇష్టం వచ్చిన విధంగా కేసిఆర్‌పై వారి కుటుంబంపై అభియోగాలు మోపితే చూస్తు ఊరుకునేది లేదన్నారు. రాష్ట్రం కోసం ధీక్ష చేస్తేనే నీలాంటి వారు పార్టీలకు రాష్ట్ర అధ్యక్షులు అయిన సంగతి మర్చిపోవద్దన్నారు. ఒకప్పుడు ఉనికిని కోల్పోయి సామాన్యమైన కార్పొరేటర్‌గా ఉండి ప్రస్తుతం ఎంపి అయిన తరువాత కేసిఆర్ పెట్టిన భిక్షతో పార్టీ అధ్యక్షుడయ్యారని గుర్తు చేశారు. కానీ దానిని సద్వినియోగం చేసుకోకుండా దేశంలో బిజేపి అధికారంలో ఉంటే నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయకుండా కేవలం విమర్శించే నాయకునివి కావాలని ఆలోచన చేస్తున్నారని అన్నారు. బండి సంజయ్ కేటిఆర్, కవితలపై విపరీతమైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జీవితంలో బండి సంజయ్ ఒక మంచి పని చేశాడా అని అన్నారు. కనీసం కరీంనగర్ పార్లమెంట్ సారధ్యం వహిస్తున్నటువంటి దాంట్లో ఏఒక్క మంచి పని చేశారా అని అన్నారు. ఏమి చేయకుండా ప్రజలను రెచ్చగొడుతూ అధికారంలో ఉన్న వారిని విమర్శిస్తే లీడర్ కావచ్చని అనుకోవడం అవివేకమన్నారు. బిజేపి ఆధ్వర్యంలో ఒక ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం పెడితే రాష్ట్ర అధ్యక్షునిగా వచ్చిన సమయంలో మీపార్టీలో కనీసం ఒక్క చేరిక కూడా లేదని ఎద్దేవా చేశారు. మీపై విశ్వాసం ఉంటే ప్రజలు తండోపతండాలుగా వచ్చి మీదగ్గర చేరాలన్నారు. మీపై విశ్వాసం లేకనే మీపార్టీలో ఏఒక్కరూ కూడా మీ సభలో చేరిక కాలేదని దీంతో మీరేంటో ప్రజలకు తెలిసి పోయిందన్నారు. ఒక మతతతవ వ్యక్తిగా ఉంటూ కాలం వెల్లదీయడం సరికాదన్నారు. కానీ కేసిఆర్ ఒక హిందూవాదిగా సర్వ మతాలను అభివృద్ధి పసరుచడంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఒక మంచి పని చేసే మహనీయునిపై ఇష్టారీతిలో నిందలు చేస్తూ కేవలం విమర్శించేందుకే పనికి వస్తావు తప్పా దేనికి పనికి రావన్నారు. రానున్న కాలంలో ఎంపిగా నిలబడితే బండి సంజయ్‌గా



డిపాజిట్ తెచ్చుకుంటే నీవే గొప్పొనివన్నారు. ప్రపంచ దేశంలోనే మన రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా నిలబెడుతున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇవన్నీ సంక్షేమ పథకాలు వచ్చేవా అని అన్నారు. బండి సంజయ్ ఏదో అబుత కల్పనతో కేసిఆర్‌ను కేసిఆర్ కుటుంబాన్ని విమర్శిస్తూ ఉన్నారన్నారు. మరోమారు కేసిఆర్, కేసిఆర్ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మాట్లాడితే మాట విధానం ఉండాలని కానీ ఇష్టం వొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికే బిజేపిలో బండి సంజయ్ మాటలను చాలా మంది వక్రీకరిస్తున్నారని అది గుర్తు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో వారివెంట తెలంగాణ వెంకటేశ్వర రావు, బండం రాంరెడ్డి, దబ్బేట రాజేష్, మందల లక్ష్మారెడ్డి, డోలి అర్జయ్యా, జిల్లెల మల్లేష్, ఆత్కూరి బాలరాజు, దుర్గం మల్లయ్యా, అనుమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మావోస్టులకు ఎవరూ సహకరించవద్దు..

**-మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్**

మహాముత్తారం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

నిషేధిత మావోయిస్టులకు ప్రజలు ఎవరూ కూడా సహకరించ వద్దని మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ అన్నారు. శనివారం మండలంలోని సింగారం గ్రామంలో ఉదయం దండుపల్లి గుత్తికోయ గుంపులో కార్డెన్ సర్చ్ నిర్వహించి మాట్లాడారు. ప్రజలు మంచి చెడులను తెలుసుకొని ఏదైనా ఆపదా వస్తే వెనువెంటనే పోలీస్ స్టేషన్‌కి సమాచారాన్ని తెలియజేయాలని తెలిపారు. గ్రామంలో అజ్ఞాత మావోయిస్టులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై ప్రతి ఒక్కరూ పాటి పడి వారి బంగారు భవిష్యత్తుకు



బాటలు వేసుకొని జీవితాలను సుగమనం చేసుకోవాలన్నారు. వారితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణే దేశానికి దిక్సూచి

**-శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి**

*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

అన్ని వర్గాల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచి అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎఆర్‌సిగార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో 485మందికి రూ.4.85లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆర్‌డిఓ బి.చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న పథకాలతో ప్రజల్లో చెరగని ముద్రవేశారన్నారు. పథకం అమలు నాటి నుండి 12లక్షల 4850 మందికి రూ.10,485కోట్ల చెక్కులను అందజేసిన ఘనత ఆయనకే దక్కుందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు రాబోయే ఎన్నికల్లో వారే ప్రచారసారథులుగా పనిచేసి మళ్లీ కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేలా పుస్తకాలు ముద్రించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను డ్రా పద్ధతిలో అర్హులైన పేదలకు త్వరలో అందించనున్నట్లు తెలిపారు. అదే విధంగా సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు రూ.3లక్షలు అందించనున్నట్లు తెలిపారు.



రైతుల సంక్షేమం కొరకు రైతుబంధు, రైతుభీమాతో పాటు 24గంటలు ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మిర్యాలగూడ ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, పోకల శ్రీవిద్యరాజు, పుట్టల సునితకృపయ్య, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), సీనియర్ నాయకులు నాగార్జునాచారి, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, పార్టీ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య,కరుణాకర్‌రెడ్డి,పాక్స్ చైర్మన్లు వెలిశెట్టి రామకృష్ణ, జేరిపోతుల రాములుగౌడ్, పాదూరి సంజీవరెడ్డి, తహశీల్దార్ అనిల్‌కుమార్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు,

# బిసిల సంక్షేమం విస్మరిస్తే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

**-యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్**

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు బిసి బంధు పథకం అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ మిర్యాలగూడ పట్టణంలో మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా అణచివేతకు గురి చేస్తున్నాయన్నారు. దళితబంధుతో పాటు పేదరికంలో ఉన్న బిసిలకు ప్రభుత్వం బిసి బంధు అమలు చేయాలన్నారు. బిసిలను పాలకులు కేవలం ఓటు బ్యాంక్‌గా చూస్తున్నారని, బిసిల సంక్షేమం విస్మరిస్తే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న బిసి



నాయకులు ఐక్యం కావాలని, బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం ప్రతినిధులు పొలిశెట్టి అజయ్, ఇంద్రాచారి, రాంబాబు, నర్సింహా, రవి, గంగాధర్, రుషి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి: ఎంపిడిఓ

*త్రిపురారం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు కల్పించేందుకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఓ అలివేలుమంగమ్మ అన్నారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం మండలంలోని డొంకతండా, బడాయిగడ్డ, చెన్నాయిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల కూలీల రిపోర్టింగ్‌ను పెంచేందుకు నూతన సాంకేతికత ఎన్ఐసి నమూనాల్లో మస్టర్ రూపొందించడం అందుకు అనుగుణంగానే రోజుకు రెండుసార్లు ఆన్‌లైన్ మస్టర్‌లో కూలీల హాజరును నమోదు చేయడంతో పాటు ఫోటోను అప్‌లోడ్ చేసి ఉన్నతాధికారులకు



పంపించాలన్నారు. నిర్ణీత సమయంలో కూలీలు పని ప్రదేశంలోకి వెళ్లి నిర్ధారిత కొలతల ప్రకారం పనులు చేసి గరిష్ఠవేతనం పొందాలన్నారు.

# భరత్ సేవలు అభినందనీయం: చంద్రారెడ్డి

*త్రిపురారం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

మండలంలోని కంపసాగర్ కృషివిజ్ఞాన కేంద్రంలో పంట ఉత్పాదక శాస్త్రవేత్తగా రైతులకు ఎనలేని సేవలందించిన డాక్టర్ టి.భరత్ సేవలు అభినందనీయమని నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. స్థానిక కృషివిజ్ఞానకేంద్రంలో శాస్త్రవేత్తగా పనిచేసిన భరత్ బదిలీపై మదిరకు వెళ్లగా ఆయను శనివారం స్థానిక కృషివిజ్ఞానకేంద్రంలో కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువశాస్త్రవేత్త భరత్ కృషివిజ్ఞానకేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండి పంటల సాగు, భూసార పరీక్షలు, సేంద్రియ సాగు తదితర వాటిపై అవగాహన కల్పించడం, అందుకు అవసరమైన పలు రకాల శిక్షణలతో పాటు క్షేత్రస్థాయిలో రైతులకు సేవలందించడం హర్షనీయమన్నారు. అనంతరం భరత్‌ను పూలమాలలు, శాలువాలతో యువ రైతు మర్ల



అనిల్‌రెడ్డి,పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ లింగయ్య,శాస్త్రవేత్తలు రాములమ్మ, హిమబిందు, పల్లవి, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు దూళిపాల రామచంద్రయ్య, నారాయణదాస్ బిక్షమయ్య, పెద్దబోయిన మల్లయ్య

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

*మోతె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*

విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం అందించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా అద్యక్షులు జంపాల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థినీకి రోజుకు 35 రూపాయలు అందించడం అన్యాయమని, విద్యార్థులు అర్ధాకలితో అల్మట్టిస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం అందించాలని ప్రిన్సిపల్‌ని కోరారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు సాలయ్య, కార్యవర్గ సభ్యులు వెంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన ఈదుల వాగు



*ఆలేరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గుంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బాల్లో 1049 సర్వే నెంబర్లు వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ వెనకాల ఈదుల వాగు కబ్జా చేసి గోడలు నిర్మిస్తున్నారని వస్పరి రవికుమార్ ప్రజా దర్బార్లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదుల వాగును కబ్జా చేసి నిర్మాణం చేయడం వలన వాగు ఉధృతంగా ప్రవహించి ఇండ్లలోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని, రైతు పొలాల్లో నీరు పోయి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. కబ్జాదారులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

## క్రిమిసంహారక మందుల వినియోగాన్ని తగ్గించాలి: సైదులు



*మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

యాసంగి పంటలపై సోకే తెగుళ్లకు క్రిమిసంహారక మందుల వినియోగాన్ని తగ్గించాలని ఎఇఓ అజ్మీరా సైదులు అన్నారు. పంట పొలాల పరిశీలనలో భాగంగా శనివారం మండలంలోని యాద్గార్‌పల్లి, నందిపాడ్ గ్రామాల్లో సాగు చేసిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పైర్లకు అధికంగా అగ్గితెగుళ్లు, పాముపొడ, కాండం తొలిచే పురుగు తదితర తెగుళ్లు సోకుతున్నాయని, వాటిని నియంత్రణకు వ్యవసాయాధికారులు సూచించిన మందులను పిచికారి చేయాలన్నారు. పంట రోగనిరోధకశక్తి మెరుగుదలతో పాటు పైరుగింజ నాణ్యంగా ఉండేందుకు పైవేతగా 25కిలోల పోటాష్, మల్టీకె పోటాష్ పోషణాన్ని ద్రవరూపంలో పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జానపాటి శ్రీను, ధనావత్ సూర్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి

మరిపెడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

విద్యార్థినులపై అమానుషంగా వ్యవహరిస్తూ లైంగిక వేదింపులకు పాల్పడుతున్న ఉపాద్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని సెయింట్ అగస్టిన్ ప్రైవేట్ పాఠశాలలో ఉపాద్యాయులు విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తనను నిరసిస్తూ పాఠశాల గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. బాలికల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. పాఠశాల ప్రిన్సిపల్ రోసిన్ నిర్లక్ష్యంతో ఉపాద్యాయులు విద్యార్థినిలను వేదింపులకు గురిచేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ రోసిన్ పిర్యాదుతో సంఘటనా



స్థలానికి చేరుకున్న ఎస్సై పవన్‌కుమార్ ఆందోళనకారులకు న్యాయం చేస్తానని హామి ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బాలికల తల్లిదండ్రులు వెంకట్‌రెడ్డి, బాలాజీ, వెంకన్న,శ్రీను,పద్మ, అనురాధ, లక్ష్మయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



మహబూబాబాద్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా శనివారం మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోతు వెంకన్న మాట్లాడుతూ.. గిరిజనసంఘం మూడవ మహాసభలను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరుగనున్నాయి. ఈ మహాసభలో గిరిజనుల అభివృద్ధి, గిరిజనులపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలపై అణిచివేత దోరణి తదితర అంశాలు ఈ మహాసభలలో తీర్మాణాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు మహబూబాబాద్ జిల్లా నుండి గిరిజనులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానోతు సీతారాంనాయక్, జిల్లా కమిటీ సభ్యులు మాలోతు కిషన్‌నాయక్,జిల్లా నాయకులు ప్రకాష్,సెర్జినాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి



కురవి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:

డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో మూందుకెళ్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కందికొండ గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో 5లక్షలతో చేపడుతున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్దే ఎమ్మెల్యే ముఖ్య లక్ష్యం అన్నారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే మహోన్నతమైన నాయకుడు ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒడ్డూరి పద్మ, సోసైటి సభ్యుడు బండి మాదవయ్య, ఉపసర్పంచ్ లలిత చందులాల్, వార్డుమెంబర్ జానీ ఫాతిమా, హరికిషన్, పార్టీ అధ్యక్షులు కొల్లూరి సురేష్, నాయకులు మహేష్, హేమలత, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, అమీర్,బాబురావు, నరేష్,లాలంబి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవానాయక్‌కు ఘన సన్మానం

టేకులపల్లి,ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు భూక్య దేవానాయక్‌ను లంబాడా పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాయలంలో సన్మానించారు. ఈ సందర్భంగా దేవానాయక్ మాట్లాడారు. మూడు దశాబ్ధాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్మి కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలో తీసుకొచ్చే బాధ్యతలో భాగంగా పీసీసీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో లంబాడ ఉత్యమ నేత శివనాయక్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న మంగీలాల్‌నాయక్, మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు ఆకారపు స్వప్న, రెడ్డినాయక్, భూక్య సరిలాల్‌నాయక్, ధర్మా, అర్జున్ చౌహన్, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులైన వేళ



మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాద్యాయులు పంజాల లింగమూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు ఒక్కరోజు ఉపాద్యాయునిగా ఉంటూ తొటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇది గొప్ప అవకాశం అన్నారు. డిఈవోగా సాయికృష్ణ, ప్రధానోపాద్యాయులుగా జగన్, ఉపాద్యాయులుగా అభిరామ్, సంతోష్, మంజునాథ్,అంజలి, పిఈటిగా ఐశ్వర్య, అటెండర్‌గా ప్రభు తమ కర్తవ్యాన్ని నెరవేర్చారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సుమిలరాణి,గీత,మమత,భాగ్య, మెర్సి,రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారి వి.రాజ్యవర్ధన్‌రెడ్డి అన్నారు.రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారు అన్నారు.ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ శనివారం రాత్రి నిర్వహించారు.సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను



వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ నేతలు బాలగాని గోపికృష్ణ,జి.రామచందర్‌నాయక్,కామేపల్లి మండల అధ్యక్షులు జర్పుల రామారావు,రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్,భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య,జిల్లా నేతలు వేముల వెంకట్‌నారాయణ, జాలే శ్రీనుయాదవ్,జర్పుల శేషమ్మ,కొమ్మినేని భద్రయ్య, శక్తి కేంద్ర బాధ్యులు ,బూత్ కమిటీ అధ్యక్షులు ప్రజలు పాల్గొన్నారు.తొలుత వి.రాజ్యవర్ధన్‌రెడ్డిని పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు.కార్నర్ మీటింగ్‌ల నిర్వహణ కు సంబంధించిన వివరాలపై నివేదికను అందజేశారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మున్సిపాలిటీ దశల వారీగా అభివృద్ధి



డోర్నకల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను గుర్తించి దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. శనివారం పట్టణంలోని 2వ వార్డు ప్రాంతంలో సిసిరోడ్డు, మురికికాల్వల పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణాన్ని ప్రజల సహకారంతో, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నాయకత్వంలో మరిన్ని పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బసిక అశోక్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరద్యదైవం బుడియాబాపు

డోర్నకల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

లంబాడ గిరిజనులు ఎంతో ఆరాద్యదైవంగా పూజించి కొలిచే బోగ్‌బండార కార్యక్రమాన్ని శనివారం మండలంలోని అందనాలపాటు గ్రామంలో సాదువులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని బుడియాబాబుకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఆంగోతు మోహన్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు హరినాయక్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గిరిజన ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటూ పాడిపంటలతో ఆనందంగా ఉండాలని కోరారు.

## ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి



మరిపెడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వేతనాలను ప్రతి నెల నెల చెల్లించాలని జూనియర్ పంచాయతి కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు దొంతు లెనిన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలిచాలని వేతనాలతో పంచాయతి కార్యదర్శులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతిల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకభూమిక పోషిస్తున్నారని అన్నారు. అనునిత్యం రాజకీయ నాయకులు, అధికారులు, గ్రామ ప్రజల మద్య ఒత్తిడిలకు తలొగ్గకుండా సమన్వయంతో విధులు నిర్వహిస్తూ గ్రామాలను ఆదర్శగ్రామాలుగా ఎంపిక చేసేందుకు కృషిచేస్తున్న తమపై వివక్షత తగదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మరిపెడ ఎంపిడివో సూపరింటెండెంట్ శేషాషయణం, 44గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలి

మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

నేటి కంప్యూటర్ యుగంలో విద్యార్థులు నైతిక విలువలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ దాసరి మధు అన్నారు. శనివారం పాఠశాలలో స్మార్ట్‌లివింగ్ ప్రొగ్రాంలో భాగంగా ఫ్యామిలీ గ్లోరి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేయగా వారు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీ విద్య, చేతన్,జయప్రకాష్, నాగేంద్ర, భార్గవి, లక్ష్మినారాయణ, మధుసూదన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**-నర్సరీలు వద్దు, మొక్కలు నాటుడు వద్దు**
**మమ్మల్ని ఇబ్బందులు పెట్టొద్దు : సర్పంచ్‌లు**
**-జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించి,ఇండ్లు కట్టివ్వాలని తీర్మానం**
**-మిషన్ బగీరథ నీరు రావడం లేదని సర్పంచ్‌ల ఆగ్రహం**

*నెల్లికుదురు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*



మండల సర్వసభ్యసమావేశం మొదట ఈ నెల 24న శుక్రవారం నిర్వహించాల్సి ఉండగా సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కనీస సభ్యులు కూడ రాకపోవడంతో మండల సర్వసభ్యసమావేశం శనివారం నాటికి వాయిదా వేసిన విషయం విదితమే.కాగ శనివారం 11 గంటలకు ప్రారంభమైన సర్వసభ్య సమావేశంకు కూడ ప్రజా ప్రతినిధులు కనీసం సభ్యులురాక పోవడంతో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌లు కనీస ఎంపిటీసి సభ్యుల కోసం పోన్లు చేసి,చేసిన అనంతరం కనీస సభ్యులు వచ్చారు. అనంతరం ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అధ్యక్షతన సమావేశంను అలస్యంగా ప్రారంభించారు. ఈ క్రమంలో మొదటగా ఆహార నిత్యవసర వస్తువులు, నివేశిన స్థలాలపై స్థానిక తహశీల్దార్ యోగీశ్వర్‌రావు వివరిస్తుండగా మండలంలోని నైనాల ఎంపిటీసి (కాంగ్రేస్)పెరుమాండ్ల గుట్టయ్య జోక్యం చేసుకుని మండల జర్నలిస్టులు అప్పటికి ఎమ్మెల్యే మాలోతు కవిత ఉండగా జర్నలిస్టులకు 374సర్వే నెంబర్‌లో ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చారని,కానీ ఇంతలో సమీపంలో కస్తూర్భా పాఠశాల మంజూరి కాగ, పాఠశాల మద్యలో ఇండ్ల స్థలాలు వద్దనే మానవీ యకోనంతో జర్నలిస్టులు సైతం అప్పటి తహశీల్దార్ పాండురంగ 317కు కేటాయిస్తామని అనడంతో సర్వే అని 317లోనైనా సరే అన్నారని,కానీ అప్పటి నుండి నేటి వరకు అందులో జర్నలిస్టులు ఇచ్చింది లేదు, అక్కడ జాగ ఉన్నాదా లేదా ? అ సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిని ప్రవేట్ వ్యక్తులు రెవిన్యు అధికారులు పట్టాలు చేస్తున్నారని, ఏది ఏమైనా మండలంలో ఎంత ప్రభుత్వ భూమి ఉందో మాకు జాబితా ఇవ్వాలని పట్టుపట్టడంతో బిజేపి పార్టీకి చెందిన రత్తిరాంతండ ఎంపిటీసి గుగులోత్ మదన్‌లాల్ ఏకిభవిస్తూ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటా యించాలని పట్టుబట్టారు. దీనితో స్పందించిన ఎపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో మండల జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించాలని మండల సభ తీర్మానం చేస్తున్నట్లు హామీ ఇచ్చారు.అదే విదంగా శాఖల సమీక్ష జరుపుతుండగా మిషన్ భగీరథ నీరు సరఫరా అంశం వచ్చే వరకు మండలంలోని అనేక మంది సర్పంచ్‌లు కొమ్ము అనీల్,లక్ష్మిజనార్ధన్‌రెడ్డి, బానోతు బీముడు, జయమాన్‌సింగ్‌తో సహా పలువురు సర్పంచ్‌లు మా గ్రామాలకు నీరే వస్తాలేదని,తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని మదనతుర్తి కొమ్ము అనీల్ మాట్లాడుతూ..మొక్కలను నాటమని,అసలే మొక్కలు వద్దని, ఈజిఎస్ విధానంతో సర్పంచ్ లుగా మేము నష్టపోతున్నామని ఈజిఎస్ నుండి మీరు సర్పంచ్‌లు నర్స రీలు వద్దాంటున్నారని తీర్మానం చేసుకొవాలని ఈజిఎస్ అధికారిణికి హుకుం జారీచేశారు.సమావేశానికి హాజరు కాకుండా ఉన్న అధికారులపై చర్యలకు సిఫారస్ చేస్తూ, ఇలా పలు అంశాలపై మండల సర్వ సభ్యసమావేశం కొనసాగింది.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిడిఓ శేషాద్రీ, తహశీల్దార్ యోగీశ్వర్‌రావు ఎంపిటీసిలు ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు (ఎంపిపి), జెల్ల వెంకటేష్ (వైస్ ఎంపిపి), వెన్నాకుల వాణిశ్రీనివాస్,పెరుమాండ్ల గుట్టయ్య, గుగులోతు మదన్‌లాల్, పెరుమాండ్ల సుమలత, సర్పంచ్‌లు యాదగిరిరెడ్డి,బీముడు, లక్ష్మిజనార్ధన్‌రెడ్డి, జయమ్మ మాన్‌సింగ్,కొమ్ము అనీల్, పరమేశ్వర్, మంగ్యా, డొనికెన జ్యోతి శ్రీనివాస్,గుగులోతు నరేష్,మండల కోఅప్షన్ సభ్యులు ఎండి రహిమాన్‌లతోపాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు ధరఖాస్తుల ఆహ్వానం

*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త*



తొర్రూరు పట్టణంలో నిరుపేదలకు 280 డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించేందుకై ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తహశీల్దారు నాగేంద్ర ప్రసాద్, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్‌లు తెలిపారు. మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 27నుండిమార్చి 5వరకు మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం లాటరి పద్దతిలో తుదిజాబితా ప్రకటిస్తామన్నారు. ఎవరికైనా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తామని నమ్మిస్తే మోసపోవద్దని వారు కోరారు.

## ఎన్నికల్లోపు అన్ని అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం

*నర్సింహులపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*



వచ్చే ఎన్నికల్లోపు నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని గోపాతండ జిపి, కొమ్ములవంచ రూప్లాతండ గ్రామపంచాయతీల్లో టెంకాయలను కొట్టి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.గోపాతండాలో శుక్రవారం చెన్నూరు అశోక్ మృతి చెందగా కుటుంబాన్ని పరమార్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....ముఖ్యమంత్రి కేసిఆర్ మహబాద్ సమావేశంలో మాట ఇచ్చిన ప్రకారంగారూ.100కోట్లను మంజూరి చేయించి, గ్రామపంచాయతీలకు రూ.10లక్షల చొప్పున సిడిఎఫ్,ఎన్అర్ఈజిఎస్ నిధులతో అభివృద్ధి చేయనున్నామన్నారు. అందులో బాగంగానే నేడు రూ.5లక్షలతో సిసి రోడ్లను ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, వైస్‌ఎంపిపి దేవేందర్ నాయక్, బారస మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, గోపాతండ సర్పంచ్ లక్ష్మి,మండల ఎస్టీసెల్ అధ్యక్షులు వంశీనాయక్, సీతరాం నాయక్, పటేల్ రామన్న, రైతు బందు జిల్లా సభ్యులు తోట సురేష్, సలుగు వెంకటేశ్వర్లు, నాయకులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టు రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

దళిత జర్నలిస్టు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఈర్ల సతీష్ పిలుపునిచ్చారు. శనివారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్అం డ్బి గెస్ట్‌హౌజ్‌లో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభ పోస్టర్లు దళిత జర్నలస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జర్నలిస్తుకు ప్రతీ ఒక్కరికి అక్రడిటేషన్ సౌకర్యం కల్పించాలని, దళితబంధు పథకాన్ని విర్తంప చేయాలని, అక్రిడిటేషన్ కమిటిలో స్థానం కల్పించాలని, డబుల్‌బెడ్‌రూంలు మంజూరు చేయాలన్నారు. మార్చి 9న గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించే దళిత జర్నలిస్టుల మహాసభకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి రతన్, డోంగ్రి రవీందర్, రేగుల రాజు, జాడి రాజేష్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని వాటర్‌ప్లాంట్లు

**-పట్టించుకోని అధికారులు**

*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త*




తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఐఎస్ఐ అనుమతుల్లేని వాటర్ ప్లాంట్‌లు అనేకం ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికుడు వెంకన్న శనివారం హైద్రాబాద్‌లోని లోకాయుక్త కార్యాలయంలో పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ఎలాంటి అనుమతుల్లేకుండా, నీటిశుద్ధి సక్రమంగా చేయకుండా, నీటి పరీక్షలు జరుపకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తక్షణమే అలాంటి వాటర్ ప్లాంట్‌లను మూసివేయాలని కోరారు. అనాధికారికంగా ప్లాంట్లు నిర్వహిస్తున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై లోకాయుక్త పిర్యాదును స్వీకరించిందని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుంటామని పెర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## నేడు సేవాలాల్ దేవాలయానికి పూజలు

**-హాజరుకానున్న మంత్రి దయాకర్‌రావు**

*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



లంబాడ గిరిజనులు ఎంతో ఆరాద్యదైవంగా భావించే సేవాలాల్ మహరాజ్,మేరమ్మయాడి దేవా లయాల ప్రారంభోత్సవానికి నేడు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్నట్లు సోమారంకుంట తండ సర్పంచ్ బానోత్ యాకమ్మకిషన్‌నాయక్ తెలిపారు. దానిలో భాగంగా తండాలో ప్రతి ఇంటికి తిరిగి దేవాలయ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్పందించిన అధికారులు

**-'వార్త' కథనంపై రోడ్డుగుంతల పూడ్చివేత**

*దంతాలపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:*



గత కొన్ని నెలల నుండి వరంగల్,ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట ప్రాంతాల వైపు వెళ్లే ప్రధాన రహదారి కేంద్రమైన మండలకేంద్రంలో రహదారులు గుంతలమయం కావడంతో అనేక ప్రమాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 3న వార్త దినపత్రికలో జాతీయ రహదారులకు ప్రజల అవస్థలు అనే కథనం వెలువడింది. అందుకు సంబందిత శాఖ అధికారులు ఆలస్యమైనప్పటికీ స్పందించి రోడ్లపై పడిన గుంతలను పూడ్చారు. దీంతో మండల ప్రజలు 'వార్త' దినపత్రిక పై ప్రశంసలు కురిపించారు.

## ప్రభుత్వ నిషేదిత వస్తువులను విక్రయిస్తే పిడి యాక్టులు

*నర్సింహులపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*

ప్రభుత్వ నిషేదిత వస్తువులు నల్లబెల్లం,పటిక, నాటుసార మొదలైన వాటిని విక్రయిస్తే పిడి యాక్టు కేసులు నమోదు చేస్తామని తొర్రూరు సిఐ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని బొజ్జన్నపేట, జయపురం గ్రామాల్లో నాటుసార విక్రయిస్తున్న ఐదుగురిని పట్టుకుని వారినుండి 20లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు రబ్బానీ, ప్రభాకర్, శ్రీను, మధుకర్, సత్యప్రసాద్, శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

# గూడూరులో సంత్ సేవాలాల్ జయంతి

గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గూడూరు మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలను సేవాలాల్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటాన్ని అమర్చి ప్రత్యేక పూజలు చేసారు. వేడుకలలో భాగంగా భోగ్‌బండారో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, గూడూరు సర్పంచ్ రమేష్‌నాయక్, ఉత్సవ కమిటి ప్రతినిధులు ధర్మానాయక్, భూక్య సురేష్, బాలు, వాంకుడోతు భరత్, కటార్‌సింగ్, వాల్యానంద కన్నె గురుస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోపినాథ్, వార్డు సభ్యులు కొమ్మాలు, పంచాయతి కార్యదర్శి భీమానాయక్ పాల్గొన్నారు.



# ఆర్ఎస్ పోస్టర్ ఆవిష్కరణ



గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులంలో రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ కార్యక్రమంలో భాగంగా శనివారం పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురుకులం ప్రత్యేకాధికారి వసంత మాట్లాడుతూ రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహంలో భాగంగా నేల యొక్క ఆరు అంశాల గురించి విద్యార్థులతో అధ్యయనం చేయించడం జరుగుతున్నదన్నారు. ఇందులో పాల్గొంటున్న విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ విజయతో పాటు గురుకుల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# రమణక్కపేట గ్రామంలో పట్టపగలే చోరీ





మంగపేట రూరల్ ప్రభాతవార్త:

రమణక్కపేట గ్రామంలో ఎవరూ లేని సమయంలో ఒక ఇంట్లో దొంగలు పడి రెండు తులాల బంగారం, రూ.50వేల నగదును దొంగలించినట్లు సమాచారం. బాధితులు తెలియజేసిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామంలో గుండారపు శ్రీను తన భార్యతో సొంత పొలం పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. తన కుమారుడు పాఠశాలకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేనటువంటి సమయాన్ని అదునుగా చేసుకున్న దొంగ ఇంటి తాళం పగలగొటిట ఇంటి లోపలికి చొరబడి బలమైన వస్తువుతో బీరువా తలుపును తెరిచి బీరువాలో దాచి ఉంచిన రెండు తులాల బంగారంను, మిరపకాయలు అమ్మగా వచ్చిన నగదు రూ.50 వేలను దొంగలించిడని అన్నారు. దొంగలించిన సొమ్ముతో ఇంటి వెనక తలుపు నుండి దొంగ వెళ్ళినట్లుగా బాధితుడు వివరించాడు. ఈ ఘటన సుమారు 11 గంటల నుండి 12 గంటల మధ్యలో జరిగినట్లుగా చెబుతున్నారు. దొంగతనం జరిగిన సమయంలో పక్క ఇంటి వ్యక్తి తన మేకలని మేతకు విప్పుకొని వెళ్తున్న సమయంలో దొంగ ఇంటి వెనుక నుండి వెళ్తుండగా చేసి ఆ వ్యక్తిని ఎవరు నువ్వు ఎవరు లేని ఇంటికి ఎందుకు వచ్చావు అని అడగగా కోళ్ల కొనడం కోసం వచ్చానని చెబుతూ వెళ్తునానడని ఎవరు లేని ఎందుకు వచావు ఆగు అని గట్టిగా అరవగా ఇంటి వెనక నుండి పరరాయ్యి ఊరు చివర నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని వేసుకుని మంగపేట వైపుగా వెళ్లడం చూశానని, కానీ ఇంట్లో దొంగతనం చేశాడని నేను గమనించలేదని ప్రత్యక్ష సాక్షి తెలిపినట్లు ఇంటి యజమాని తెలిపారు. పొలం పనులకు కూలీకి వచ్చే కూలీలకు ఇవ్వవలసిన నగదుతో పాటు, బంగారం కూడా పోవడం వలన బాధితులు లబోదిబోమంటూ కన్నీటి పర్యంతంలో మునిగి పోయారు. ఈ ఘటనపై మంగపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుతన్నామని ఇంటి యజమాని గుండారపు శ్రీను తెలియజేశారు.

## అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

నర్సంపేట శివారు సర్వాపురం గ్రామానికి చెందిన ఎల్లాపురపు రమేష్ మృతి సంఘటనపై అతని తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా శనివారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు గూడూరు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు. గూడూరు పట్టణ సమీపంలోని పాకాల వాగులో ఈనెల 24న రమేష్ మృతదేహాన్ని గుర్తించి బయటకు తీసి మార్చురీలో భద్రపరచగా విశయం తెలుసుకున్న మృతుడి తల్లి ఎల్లాపురపు శ్యామల శనివారం పోలీస్‌స్టేషన్‌కొచ్చి తన కుమారుడిది అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రమేష్ మొదటి భార్యతో దూరంగా ఉంటూ చెన్నరావుపేట మండలం అమీనాబాద్‌కు చెందిన మరో వితంతు మహిళతో గత ఆరు సంవత్సరాలుగా కలిసి ఉంటున్నాడని, రమేష్ మృతికి ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యులు కారణమంటూ శ్యామల తన ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి శనివారం పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

## మౌలిక వసతుల కల్పనకై మన ఊరుమనబడి

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి25ప్రభాతవార్త :



మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని చాగల్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 24.01లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులు అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో 46.35లక్షల వ్యయంతో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకోసం మన ఊరు మనబడి కార్యక్రమం తీసుకరావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాకరవి, ఎంపిపి కందుల రేఖగట్టయ్య, సర్పంచ్‌లు పోగుల సారంగపాణి, తాటికొండ సురేష్‌కుమార్, డీఈవోరాము. నోడల్ అధికారి అజామోయినుద్దీన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఏఐసిసి ప్లీనరీలో గూడూరు నాయకులు




గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

చతీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్‌లో నిర్వహిస్తున్న ఏఐసిసి ప్లీనరీ సమావేశాల్లో గూడూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పిసిసి ప్రతినిధులతో పాటు తరలి వెళ్లిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్‌లో ఈ ప్లీనరికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి ప్లీనరీకి తెలంగాణా రాష్ట్రం పక్షాన పిసిసి నేతలతో కలిసి వెళ్లి పాల్గొనడం తమకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఏఐసిసి నేతలను కలిసినట్లు వారు అక్కడి నుండి చరవాణిలో తెలిపారు.

## నేడు ఉపాధిహామీ ఓపెన్‌ఫోరం

గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలో పది రోజుల పాటు చేపట్టిన ఉపాధిహామీ సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న మండల స్థాయి ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. మండలంలోని 39 గ్రామ పంచాయతిల పరిధిలో 2019 డిసెంబర్ 1 నుండి 2022 మార్చి 31 వరకు ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులపై గ్రామాల వారీగా సోషల్‌ఆడిట్ ప్రక్రియ పూర్తికాగా మండలస్థాయిలో తుది నివేదికకు సంబంధించిన ప్రజావేదికను స్థానిక ఐకెపి (వెలుగు) కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు ఎంపిడిఓ తెలిపారు. ఆరోజు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రజావేదికకు ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## సబార్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలి

గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో అమలవుతున్న సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌ను సవరిణ చేసి ఎస్‌సిఎస్టీ సమాజిక వర్గ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడంలో న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య డిమాండ్ చేసారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఉపాధ్యాయులకు పదోన్నతుల కల్పన విషయంలో రోస్టర్ విధానాన్ని మొదటి నుండి మొదలు పెట్టాలని అన్నారు. జిఓ నం.2, 5 లను సక్రమంగా అవగాహన చేసుకొని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల హెచ్ఎం కాంతారావు, సంఘం ప్రతినిధులు మారుతి శ్రీనివాస్, మేడ వసంత, మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, బిజ్జ సృజన్‌రావు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలి... ల్లాకలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాలో ప్రభుత్వ వైద్యం, ప్రజలకు అందుతున్న సేవలపై సుదీర్ఘ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లాలోని మెడికల్‌సూపరింటెండెంట్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, మెడికల్ ఆఫీసర్లతో జిల్లాలో కొనసాగుతున్న వైద్యసేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంసీహెచ్, కమ్యునిటి హెల్త్‌సెంటర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు సబ్‌సెంటర్లలో వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించబోమని అన్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రస్తుతం అత్యాధునిక వైద్యసేవలు కల్పించినందుకు వాటి వినియోగం గురించి ప్రజలకు తెలియపరిచి ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఇప్పటికే మన జిల్లా రాష్ట్రంలో వైద్యరంగంలో వివిధ పారామీటర్లలో ముందంజలో ఉందని గుర్తుచేశారు. తెలంగాణ డయాగ్నస్టిక్ ద్వారా చాలా ఉపయోగకరమైన సేవలు అందుతున్నాయని మరింత సేవలను ప్రజలకు అందించాలని ఆయన తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో ప్రైవేటు ఆస్పత్రులలో డెలివరీలకు వెళ్లకుండా స్థానిక ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్యులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యంకోసం వచ్చే ప్రజలకు డాక్టర్లు గైడెన్స్ ఇస్తూ వారికి ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్పించాలన్నారు. మదర్‌చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు అందించి వారికి నాణ్యమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం డైరీలో గ్రామస్థాయిలో డెలివరీ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందని వైద్యం మాత్రమే ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేయాలని అన్నారు. గర్భవతులకు ఐసీడీఎస్ ద్వారా అందే న్యూట్రిషియన్ కిట్టును అందించాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, ఏఎన్ఎం, ఆశ, ఇతర వైద్యసిబ్బంది క్రమం తప్పకుండా సమయానికి విధులకు హాజరు కావాలని లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఆదేశించారు. రిజిస్ట్రేషన్లు పెంచి వైద్యపరంగా అన్నిసేవలు వేగంగా నాణ్యంగా ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ మెడికల్ అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, ఉపవైద్యాధికారులు డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ డి.రవీందర్‌గౌడ్, డాక్టర్ భాస్కర్, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక అవసరం

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** హరితహారం లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఒసిలోని సమావేశ మందిరంలో 9వ విడత హరితహారం లక్ష్యాల సాధనకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ప్రస్తుత సంవత్సరం 49లక్షలతో లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేస్తూ అందుకు తగినట్లుగా జిల్లాలోని 461 గ్రామపంచాయతీలలో ఉన్న నర్సరీలలో మొక్కల పెంపకం జరుగాలన్నారు. గతంలో నాటిన మొక్కలను పరిరక్షించుకునేందుకు ట్యాంకర్లతో నీళ్ల పోయించేలా చూడాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు హరితహారం లక్ష్యాలను సాధించేందుకు సమావేశాలు ఏర్పాటు చేసి అందుకు తగినట్లుగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ పింకేష్‌కుమార్, జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు,ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్‌లు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన బెల్జియం దేశస్థులు



**వెంకటాపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్ధి చెంది, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంను 30 మంది బెల్జియం దేశస్థులు శనివారం సందర్శించారు. ఆలయ పూజారులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం గైడ్‌లు గోరంట్ల విజయ్ ఆలయం లోని శిల్ప సంపద గురించి వివరించారు. అబ్బురపరిచే శిల్పాలను వారి కెమెరాల్లో బందించుకున్నారు.

# ఆత్మవిశ్వాసంతో అడుగేసేలా కరాటే శిక్షణ

## జిల్లావ్యాప్తంగా ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరుతో మార్షల్ ఆర్ట్స్





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు తీసుకొచ్చినా మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు కొనసాగుతూనే ఉన్నాయి.. బాలికల స్వీయరక్షణకోసం ప్రభుత్వం కరాటే శిక్షణ ఇవ్వడానికి చర్యలు చేపట్టింది. గతంలో మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వగా కరోనా సమయంలో దీనిని నిలిపివేశారు. ప్రస్తుతం గత నెల 24 నుంచి జనగామ జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు జీసీడీవో గౌసియాబేగం కరాటే శిక్షణ నిర్వహణ బాధ్యతలు చేపట్టడం జరిగింది. బాలికలు అధికంగా ఉన్న పాఠశాలలను గుర్తించి శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా ఉన్న కస్తూర్బా, ప్రభుత్వపాఠశాలలు కలిపి మొత్తం 110పాఠశాలలను ఎంపికచేశారు. ఆయా పాఠశాలల్లో నెలరోజుల పాటు శిక్షణ కొసాగించడం జరుగుతుంది...

**– ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరుతో మార్షల్ ఆర్ట్స్..:**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినులకు విద్యతోపాటు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ప్రభుత్వం ఝాన్సీలక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరుతో నెలరోజులపాటు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కార్యక్రమాలను రూపొందించింది. ఈ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా 110పాఠశాలల్లో ప్రారంభించగా జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోని జిల్లాపరిషత్ పాఠశాలలతోపాటుగా కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో కరాటే శిక్షణ అందిస్తున్నారు. ఆత్మరక్షణ విద్యలో నెలరోజుల పాటు శిక్షణ పొందిన విద్యార్థినులు తమకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, శరీర ధృఢత్వంతోపాటు ఆపదసమయాలలో తమను తాామురక్షించుకోవడంలో మెళకువలు నేర్చుకుంటున్నామని, విక్టరీ షాటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందుతున్నామని బాలికలు తెలిపారు. నిరంతరం ఈ శిక్షణ కొనసాగిస్తే ఇంకా ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాలల విద్యార్థినులు కోరుతున్నారు.

**– శిక్షణతో చాలా మార్పువచ్చింది..: బోయిని కల్యాణి (9వ తరగతి విద్యార్థిని)**

నెలరోజులపాటు పాఠశాలలో ఇచ్చిన కరాటే శిక్షణతో చాలా మార్పు వచ్చింది. శరీరం ధృఢంగా తయారవ్వడమే కాకుండా చాలా చురుకుగా ఉంటున్నా. పంచ్‌లు కొట్టడం, కొట్టిన వాటిని తప్పించుకునేందుకు బ్లాక్స్‌తో పాటు కిక్స్, కరాటే కటాస్, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకుంటున్నా.

**– నిరంతరం శిక్షణ కొనసాగించాలి..: తుమ్మల స్వప్న (8వ తరగతి విద్యార్థిని)**

పాఠశాలలో కరాటే శిక్షణవల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది. మానసిక ఉల్లాసంతోపాటు ఆత్మరక్షణలో మెళకువలు నేర్చుకుంటున్నాము.

ఈవిద్య నిరంతరం మాకు అందించినట్లయితే మరింత శక్తివంతంగా తయారై ఆపదసమయంలో తమను తాము రక్షించుకునే ధైర్య సాహసాలు అలవడుతాయి. మాస్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతున్నాము.

**– కరాటేతో ఎంతో ఉపయోగం..: మాస్టర్ ఓరుగంటి సంతోష్‌కుమార్ (విక్టరీ షాటోకాన్ కరాటే అకాడమి)**

కరాటే శిక్షణ తీసుకోవడం వల్ల బాలికల్లో ఆత్మస్థైర్యంతోపాటు శరీర ధృఢత్వం, చురుకుదనం పెరుగుతుంది. కేవలం నెలరోజులపాటు కాకుండా ప్రతీ విద్యాసంవత్సరం మూడునెలల పాటు శిక్షణ ఇస్తే అందులోని మెళకువలను పూర్తిగా తెలుసుకోవచ్చు. ప్రతీ విద్యాసంవత్సరం అందించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాం.

**– జిల్లాలో పకడ్బందీగా నిర్వహణ..: గౌసియాబేగం (జీసీడీవో)**

జనగామ జిల్లాలో కరాటే శిక్షణను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు నెలరోజులపాటు శిక్షణ అందిస్తున్నారు. పురుషులతోపాటు స్త్రీలు సమానంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కరాటే శిక్షణను అందిస్తుంది. విద్యార్థి దశనుంచి ఆత్మరక్షణ శక్తిని పెంపొందించేలా మార్పు తీసుకరావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలల్లో 6నుంచి 9వ తరగతి చదువుతున్న బాలికలకు సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ పొందుతున్నారు.



# తొలిమెట్టు, మన ఊరు మన బడిపై జిల్లా స్థాయి సమీక్ష

## మన ఊరు మన బడి పనులను వేగం చేయాలి

## – జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** జిల్లాలో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే జిల్లాలో అమలవుతున్న మన ఊరు మన బడి పనులు వేగంగా కొనసాగించాలని ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సెక్టోరల్ అధికారులు, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, డీపీఎంయు సభ్యులతో ఆమె సమావేశం నిర్వహించి జిల్లాలో తొలిమెట్టు అమలు తీరును మండలాల వారిగా సమీక్షించారు. మండల నోడల్ అధికారులు, ప్రతి నెల పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల బోధనాఆ తీరును గమనిస్తూ, విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆశించిన అభ్యాసన సామార్థ్యాలు విద్యార్థులు అందుకోవడానికి ఇబ్బందులు ఏమిటి, వాటిని ఎలా పరిష్కరించాలి అనే వాటిపై మండల తొలిమెట్టు నోడల్ అధికారులు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ప్రాథమిక విద్యపై నిర్లక్ష్యం వహించవద్దని ప్రతి పాఠశాలలో పాఠ్యప్రణాళిక బోధనోపకరణాలు అనేటివి తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పోరెడ్డి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు ఈసారి రవీందర్, రామ్, కిషన్, రాజు, రమాదేవి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

